నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 2, మార్చి 2024
16 పేజీలు



## తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు బిజేపి కృషి

### ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సిఎం బ్రిజేష్ పాఠక్



16లో...



# పెండింగ్ సమస్యలపై స్పెషల్ డ్రైవ్

- ఈ 9 వరకు పరిష్కారంపై దృష్టి
- మండలానికి మూడు ప్రత్యేక బృందాలు
- రికార్డు చేయనున్న ధరఖాస్తుల పరిష్కార ప్రక్రియ
- క్షేత్రస్థాయిలోనే పరిశీలనకు ప్రభుత్వం ఉత్తర్వులు

ప్రభాతవార్త, సూర్యాపేట : కొంతకాలంగా భూ సమస్యలు పరిష్కారం కాకుండా తహసిల్దార్, కలెక్టర్‌ల లాగిన్‌లో అపరిశృతంగా ఉన్నాయి. ధరణి పోర్టల్‌లో ధరఖాస్తులు త్వరిత గతిన పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో మార్గదర్శకాలను జారీ చేసింది. ధరణిలోని అపరిశృత ధరఖాస్తులకు మోక్షం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది. అధికారంలోకి రాకముందు నుండే కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చింది. భూ సమస్యలు పరిష్కారం కాకుండా లోపాలు చోటుచేసుకోవడంతో రైతులు నష్టపోతున్నారని ధరణి ప్రక్షాళనకు కాంగ్రెస్ శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తుల పరిష్కారానికై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఒక్కొక్క మండలంలో మూడు టీంలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలోనే పరిశీలించేలా చర్యలు చేపట్టారు.





## అండర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.230 కోట్లు ప్రతిపాదనలు

### మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు
### సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి

2లో...

ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల అధికారులు మున్సిపల్ కౌన్సిలర్‌లతో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమధ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోదాడ ఎమ్మెల్యే నలమాధ పద్మావతిరెడ్డిలు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా మున్సిపాలిటీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ .. ఆయా మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమీషనర్‌లకు తెలియజేశారు. వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్ధేశ్యం చేశారు. త్రాగునీటి సమస్య ఏర్పడకుండా నివారణలో భాగంగా యుద్ధప్రతిపాదికన చర్యలు

## నల్గొండ జీజీహెచ్లో దారుణం

- ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిబ్బంది ధర్నా
- తొలగించిన ముగ్గురు ఆత్మహత్యాయత్నం
- అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిబ్బంది



2లో...

నల్గొండఅర్బన్, ప్రభాతవార్త
నల్లగొండ ప్రభుత్వాసుపత్రి మరోసారి వార్తల్లోకి ఎక్కింది. జీతాలు సరిగా రావడం లేదని, వచ్చినా అవి ఏ మాత్రం సరిపోవడం లేదని ఆయా సంస్థల అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఇటీవలే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫిర్యాదు చేశారు. అయితే విషయంలో వెంటనే స్పందించిన మంత్రి జీవో నెం.60 ప్రకారం వారి జీతాలను వెంటనే పెంచాలని అప్పటి సూపరింటెండెంట్ లచ్చునాయక్‌కు పలు అవుట సోర్సింగ్ ఏజెన్సీలకు ఆదేశాలు జారీ చేశారు. అయినా.. సాయి ఏజెన్సీ వారు మంత్రి ఆదేశాలను ఏమాత్రం అమలు చేయడం లేదు. అంతే కాకుండా ఎవరైతే తమ ఏజెన్సీపై మంత్రి ఫిర్యాదు చేశారో వారిని విధుల నుంచి నిర్ధాక్షిన్యంగా తొలగించారు. అసలు రికార్డులలో వారి పేరు లేకుండా చేశారు.

## జెడ్పిలో సుమారు రూ.8లక్షల మేర ఆస్తి నష్టం

### తగలబడిన ఫైల్స్ అంతా సిస్టమ్ భద్రంగా ఉన్నాయి
### ఆడిట్ అధికారి కృపాకర్

2వ పేజీలో...

# పెండింగ్ సమస్యలపై స్పెషల్ డ్రైవ్

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 9 వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగనుంది. మండల స్థాయిలో విచారించి అవసరం అయితే క్షేత్రస్థాయిలో సైతం విచారించాలని ప్రభుత్వం ఆదేశించింది. మార్చి 9 నాటికి పెండింగ్‌లో ఉన్న ధరణి ధరఖాస్తులన్ని పరిష్కారం చేయాలని ఆదేశించడంతో రెవెన్యూ అధికారులు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. ఎంతో కాలం తరువాత ధరణి అర్జీలకు మోక్షం కలుగుతుందని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ధరణి సమస్యల పరిష్కారంపై ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని కూడా ఏర్పాటు చేసింది. కమిటీ సిఫార్సుల మేరకు చర్యలు చేపట్టింది. అన్ని స్థాయిలలో విచారణలు చేపట్టాలని పరిశీలించాలని వివరాలను కంప్యూటర్‌లలో నమోదు చేయాలని ఆదేశించడంతో అధికారులు స్పెషల్ డ్రైవ్‌లో నిమగ్నమయ్యారు. ఒకవేళ ధరఖాస్తులను తిరస్కరిస్తే కారణాలను సైతం భూ యజమానులకు తెలియజేయాలని ఆదేశించారు. తహసిల్దార్‌ల నుండి భూ పరిపాలన ప్రధాన కమీషనర్ (సీసీఎల్‌ఏ) వరకు పలు రకాల ధరఖాస్తులను పరిశీలించే అధికారులను వికేంద్రీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక బృందాలు పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. జిల్లా కలెక్టర్‌లు, ప్రత్యేక బృందాలను తహసిల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నేతృత్వంలో ఏర్పాటు చేసే ఈ బృందాలలో సర్వేయర్‌లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులను నియమించాల్సి ఉంటుంది. పెండింగ్ ధరఖాస్తులను మాడ్యుల్ లేదా గ్రామాల వారీగా ఈ బృందాలకు అప్పగించాలి. క్షేత్రస్థాయిలో పరిశీలించిన ధరఖాస్తులను భద్రపరచాలి. తగిన డాక్యుమెంటల్‌ను పరిష్కరించని పక్షంలో ధరఖాస్తుదారుడికి తెలియపరిచి తెప్పించుకుంటున్నారు. తహసిల్దార్‌లు ఏడు రోజుల పాటు ఆరు డివోలు, మూడు రోజులలోపు, అదనపు కలెక్టర్‌లు మూడు రోజులు, కలెక్టర్‌లు ఏడురోజుల లోపు, పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. తొలి విడతలో పలు మ్యాడ్యూల్‌లను పరిష్కరించనున్నారు. భూ సమస్య, కోర్టు ఉత్తర్వులతో జారీ చేసిన పాస్ పుస్తకాలు, నిషేధిత జాబితాలో ఉన్న భూములు, ఆస్తులు, పాస్ పుస్తకం లేకుండా నాలా మార్పిడి, ఆధార్ సమస్యలు, వారసత్వ హక్కుల కల్పన, ఖాతాల విలీనం, పాస్ పుస్తకంలోని వివరాలను సరిచేయడం, పట్టా భూములుగా మార్చడం, తదితర సమస్యలను పరిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలోనే గ్రామాల వారీగా ధరఖాస్తుల పరిశీలన ప్రారంభించారు. అన్ని రికార్డుల పరిశీలన అనంతరం తహసిల్దార్ స్థాయిలోనే నివేదిక అందజేయాల్సి ఉంటుంది. ఒక్క ధరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండకుండా చూస్తున్నారు. రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపుతున్నారు. లేని పక్షంలో రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. నల్లగొండ జిల్లాలో 25వేల అర్జీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 7,500ల అర్జీలు, సూర్యాపేట జిల్లాలో 6,88 అర్జీలు, గత ఏడాది డిశంబర్ నాటికి ధరఖాస్తులు వచ్చినట్లు అధికారులు నివేదికలో పేర్కొన్నారు. స్పెషల్ డ్రైవ్‌తో ధరఖాస్తులన్ని పరిష్కారం కానున్నాయి. పలువురు రైతులకు పట్టా భూమి ఉన్నప్పటికి ధరణిలో ప్రభుత్వ భూమిగా సూచించడం తదితర కారణాలతో కొంతకాలంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాల్లో పేరు తప్పుగా పడడం, విస్తీర్ణంలో హెచ్చు,తగ్గులు, మిస్సింగ్ సర్వే నెంబర్‌లు సైతం చోటుచేసుకున్నాయి. ఈ సమస్యల పరిష్కారానికై రైతులు కొంతకాలంగా తహసిల్దార్, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. సీసీఎల్‌ఏ వరకు కూడా వెల్లిరావాల్సి వస్తుంది. ఈ క్రమంలోనే రైతుల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం ధరణి పెండింగ్ ధరఖాస్తులన్ని పరిష్కరించాలని ఆదేశించి స్పెషల్ డ్రైవ్‌కు నిర్ణయించింది. అన్ని రకాల మ్యాడ్యులలో వచ్చిన ధరఖాస్తులను ఆర్డీవోలు పరిష్కరిస్తున్నారు. ధరఖాస్తులను తహసిల్దార్‌లకు పంపించి విచారణ నివేదిక తెప్పించుకుంటున్నారు. సమస్యలను తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్‌ల స్థాయిలో పరిష్కరించనున్నారు. ధరఖాస్తుదారుల వద్ద ఉన్న ఆధారాలతో పాటు రెవెన్యూ అధికారుల రికార్డులను బృందాలు పరిశీలిస్తున్నాయి. అవసరం అనుకుంటే భూమిని కూడా పరిశీలిస్తున్నారు. ఏది వదిలి పెట్టకుండా రైతులు నష్టపోకుండా ఉండేందుకు సర్వేను కొనసాగిస్తున్నారు. ఈ నెల 9 నాటికి ధరణి అర్జీలపై స్పెషల్ డ్రైవ్ పూర్తి గావించి రైతులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కలెక్టర్ కార్యాలయాల్లో అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పెండింగ్ ధరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్‌లు అధికారులను ఆదేశించారు. ఏది ఏమైనప్పటికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో ధరణి సమస్యలకు పరిష్కార మోక్షం కలుగనుంది.

# నల్గొండ జీజీహెచ్లో దారుణం

మొదటి పేజీ తరువాయి

నాగమణి, జానకి, లలిత అనే ముగ్గురు శానిటేషన్ సిబ్బందికి నాయకత్వ లక్షణాలు ఉండటంతోనే వారు తమకు అన్యాయం జరగడంతో ఏజెన్సీకి ఎదురు తిరిగారు. అలాగే వారు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వర్గానికి చెందినవారు అవ్వడంతో వారిని విధుల నుంచి తొలగించినట్లుగా తెలుస్తోంది. దీంతో ఆ ముగ్గురు మిగతా సిబ్బందితో మూకుమ్మడిగా ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. అనంతరం పేషంట్ కేర్, శానిటేషన్ వర్కర్లు మాట్లాడుతూ తమకు ఎదైనా అవసరం ఉండి లీవ్ కావాలనుకుంటే ఎజెన్సీ యజమాని ఇంటికి వెళ్లి పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అనుకోకుండా ఓ రెండు రోజులు మూడు రోజులు రాలేని పరిస్థితి ఉంటే జీతాలలో ఎక్కువ శాతం కట్ చేస్తున్నారని మండిపడ్డారు. తమకు ఇచ్చే పీఎఫ్‌లలో కూడా చాలా తేడా ఉందని జీవో 60ను ఏమాత్రం పాటించకుండానే జీతాలు ఇస్తున్నారని ఆరోపించారు. ఇదేంటని సిబ్బంది ప్రశ్నిస్తే.. యాజమాన్యం బెదిరింపులకు గురిచేస్తూ పని చేయించుకుంటున్నారని తెలిపారు. ఈ క్రమంలో తొలగించిన వ్యక్తి విధుల్లోకి తీసుకోవాలని మంత్రి చేత ఒత్తిడి తెచ్చినందుకే నాగమణి, జానకి, లలిత అనే సిబ్బందిపై ఏజెన్సీ విధుల నుంచి తొలగించిందని తెలిపారు. తమను ఉద్యోగం నుంచి తొలగించారనే సమాచారం వినగానే సిబ్బంది నాగమణి, జానకి, లలిత గుర్తు తెలియని మాత్రలు మింగి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. ఈ క్రమంలో గుర్తించిన తోటి సిబ్బంది వారిని చికిత్స నిమిత్తం అదే ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డుకు తరలించారు. ఇవాళ రెండు గంటలు ఆందోళన చేస్తున్నా.. ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లుగా బాధితులు వెల్లడించారు.

వేధింపులకు గురిచేస్తున్న హాస్పిటల్ కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలి :

కార్మికుల పట్ల పక్షపాత వైఖరితో హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికుల ఆత్మహత్యా యత్నానికి కారణమైన కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్ర హాస్పిటల్ లో పనిలో నుండి తొలగించారని ఆవేదనతో ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడిన కార్మికులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ గత సంవత్సరం జీవో 60 ప్రకారం పిఎఫ్ ఈఎస్ఐ తో కలిపి 15,600 ఇవ్వాల్సి ఉన్న 11వేల వేతనం, పిఎఫ్ ఈఎస్ఐ చెల్లిస్తున్నారని అన్నారు. కార్మికుల డ్యూటీల పట్ల పక్షపాత వైఖరి అవలంబిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. హాస్పిటల్ కాంట్రాక్టర్ సాయి సెక్యూరిటీ ఏజెన్సీ పై చర్య తీసుకొని ,కాంట్రాక్ట్ కార్మికులకు ప్రభుత్వమే వేతనాలు నేరుగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలి నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న శానిటైజ్ మహిళా కార్మికులు ఒకేసారి ముగ్గురు ఆత్మహత్యా యత్నానికి పాల్పడడానికి కారణం కాంట్రాక్టరే నని,అందుకు ఆయన కాంట్రాక్టర్ ను వెంటనే రద్దుచేయలని,కనీసవేతనం 26 వేలు చెల్లించాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా శానిటైజ్ కార్మికులను మనుషులుగా కాకుండా యంత్రాలకంటే ఘోరంగా వారితో గొడ్డు చాకిరీ చేయించుకోవడమే కాకుండా,60 జీ ఓ ప్రకారం పదిహేను వేల అరు వందలు రూపాయలు ఇవ్వకుండా,కేవలం పదకొండు వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని,కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తున్నాడని ఆరోపించారు. శానిటైజ్ కార్మికులు ఆసుపత్రిని అన్ని విధాలుగా ఎంతో పరిశుభ్రతగా, సౌకర్యవంతంగా ఉండేలా నిరంతరం కృషి చేస్తున్నారని చాలీచాలని జీతాలతో, నెలలు తరబడి జీతాలు పెండింగ్ లో పెడుతూ,అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని,వీరి శ్రమను గుర్తించి ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,కాంట్రాక్టర్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

## అండర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.230 కోట్లు ప్రతిపాదనలు



మొదటి పేజీ తరువాయి

నీరు సమృద్ధిగా ఉన్న బావులను, ట్యాంకర్లను లీజ్‌కు తీసుకోవాలన్నారు. కోదాడ మున్సిపాలిటీలో అర్బన్, ఇన్‌ఫ్రాక్చర్ డెవెలప్‌మెంట్ ఫండ్స్ (యూఐడీఎఫ్) రూ.230 కోట్లతో అండర్ ర్డఐనేజీ నిర్మాణానికి ప్రతిపాదించడం జరిగిందన్నారు. నేరేడుచర్ల, హుజుర్‌నగర్, కోదాడ మున్సిపాలిటీలలో పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. మోడల్ కాలనీ నిర్మాణానికి అక్కడ ఉన్న డంపింగ్ యార్డ్‌ను షిఫ్ట్ చేయాలన్నారు. త్రిఫేజ్ విద్యుత్ సరఫరాను పునఃరుద్ధరణ చేయాలని సూచించారు. మున్సిపాలిటీ భూముల విషయంలో కోర్టులో అనుకూల తీర్పు రాకపోతే సంబందిత అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. మున్సిపాలిటీలలో రోడ్ల నిర్మాణంలో విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో ముందుకు పోవాలన్నారు. హ్యాంగ్ అయిన విద్యుత్‌లైన్‌లను, దెబ్బతిన్న విద్యుత్ ఫోల్స్‌లను వెంటనే మార్చాలన్నారు. హుజుర్‌నగర్ రింగ్‌రోడ్డు పనులను వెంటనే పూర్తి గావించాలన్నారు. హుజుర్‌నగర్ మెయిర్‌రోడ్డు పైపులైన్, రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. హుజుర్‌నగర్ టౌన్‌హాల్‌కు కేటాయించిన రూ.1కోటి నిధులతో ప్రాధాన్యత కలిగిన పనులను చేపట్టాలన్నారు. హుజుర్‌నగర్ గ్రంధాలయ పనులను వెంటనే పూర్తి గావించి ప్రారంభోత్సవాన్ని సిద్ధం చేయాలన్నారు.

# తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

**-తెలంగాణలో 17 ఎంపీ స్థానాల్లో భాజపా విజయం ఖాయం**

**-కేంద్రం నిధులతోనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి**

**-10 ఏళ్లలో తెలంగాణకు రూ.9.5లక్షల కోట్లు నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది**

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** దేశాన్ని అత్యధిక కాలం పాలిచంఇన కాంగ్రెస్ పార్టీ ప్రపంచంలో భారతదేశాననఇన బలహీన దేశంగా మార్చిందని నల్గొండ పార్లమెంటు విజయ సంకల్ప యాత్ర ఇన్చార్జ్ వర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాత్ర కోదాడకు చేరుకున్న సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని గెలిపించుటకై గత పది ఏళ్లలో దేశంలో భాజపా చేసిన అభివృద్ధి, సంస్కరణలను ప్రజలకు వివరించి తెలింగాణ నుంచి అత్యధికంగా ఎంపీ సీట్లు గెలుపుకై ప్రజల ఆశీర్వాదం, మద్దతు కోసం యాత్రను ప్రారంభించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులు యాత్రకు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. 10 సంవత్సరాల పరిపాలనలో దేశంలో అవినీతి రహిత పాలన అందించడమే కాకుండా క్లిష్టమైన సమస్యలను పరిష్కరించిందన్నారు. ముస్లిం మహిళలకు ట్రిపుల్ తలాక్ రద్దు చేయడంతో దేశంలో ముస్లిం మహిళలందరూ ఆనందంతో ఆత్మగౌరవంతో జీవిస్తునారని తెలిపారు. దేశంలో నాలుగు కోట్ల ప్రజలకు ఇల్లు కట్టించడంతో పాటు అయోధ్యలో



రామ మందిరం నిర్మాణం, కరోనా కష్టకాలంలో 140 కోట్ల ప్రజలకు రెండు టీకాలు అందించి ప్రజల ప్రానాలను మోడీ ప్రభుత్వం కాపాడిందన్నారు. తెలంగాణలో గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలకు 9.5లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చిందన్నారు. గత బిఆర్ఎస్ కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుని తింటే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే మురిగిపోయినట్టేనని తెలంగాణలో 17 ఎంపీ స్థానాల్లో విజయం సాధించి కేంద్రంలో మోడీ ప్రభుత్వం మరొకసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. గల్లీలో మనం సేఫ్‌గా ఉండాలంటే ఢిల్లీలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, గార్లపాటి జితేంద్ర కుమార్, కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, కనగాల వెంకటరామయ్య, మన్మధ రెడ్డి, బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, బండారు ప్రసాద్, యాద రమేష్, ఓరుగంటి కిట్టు, చిలుకూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పిలో సుమారు రూ.8లక్షల మేర ఆస్తి నష్టం

**తగలబడిన ఫైల్స్ అంతా సిస్టమ్ భద్రంగా ఉన్నాయి**

**అడిట్ అధికారి కృపాకర్**

**నల్గొండ అర్బన్, ప్రభాతవార్త:**

నల్గొండ జిల్లా కేంద్రంలోని పాత జెడ్పికార్యాలయంలో ఉన్న జెడ్పి అడిట్ సెల్ కార్యాలయంలో గురువారం అర్ధరాత్రి సమయంలో షార్ట్ సర్క్యూట్‌తో మంటల చెలరేగాయి. కొన్ని ఫైల్స్,కంప్యూటర్లు కాలిపోయాయని సుమారు రూ.8లక్షల ఆస్తినష్టం వచ్చిందని ఆడిట్ అధికారి కృపాకర్ తెలిపారు. కాలిపోయిన ఫైల్స్ అన్ని కూడా సిస్టమ్‌లో భద్రంగా ఉన్నాయని, కాలిన ఫైల్స్ కూడా 10శాతం మాత్రమే అని అన్నారు. గతంలో కూడా నల్గొండలో విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అలాగే మున్సిపల్ కార్యాలయం కూడా ఫైల్స్ తగలబడిన ఘటన అందరికి తెలిసిందే. మరి ఈ మంటలు చెలరేగడానికి ఏమైనా కుట్రలు జరిగాయా లేక షార్ట్ సర్క్యూట్ కారణమా అనేది విచారణలో తేలే అవకాశం ఉన్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు.

# ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట: ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

<u>*హాలియా, ప్రభాతవార్త. మార్చి 1:*</u>

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని నాగార్జున సాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అనుముల గ్రామంలోని ఎస్సీ కాలనీలో గృహాజ్యోతి పథకాన్ని అయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ హాయంలోనే పేదలకు సంక్షేమ పథకాలు దరిచేరుతాయన్నారు. పేదల అవసరాలు తీర్చేందుకు ప్రజాపాలన స్వీకరించామని, ఎన్నికల మ్యానిపేస్టో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెసన ఇచ్చిన అరు గ్యారెంటీల్లో భాగంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కే సబ్సిడీ గ్యాస్ పథకాలను అమలు చేసిందన్నారు. గృహాజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల విద్యుత్ వినియోగించే వారికి జీరో బిల్లు వస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్ర



శేఖర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, విద్యుత్ ఎస్‌ఈ చంద్రమోహన్, డీఈ వెంకటేశ్వర్లు, ఏడీఈ రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యడవల్లి నరేందర్‌రెడిన్ల, కౌన్సిలర్లు తక్కెళ్లపల్లి ఎల్లమ్మ, పిల్లి చంద్రకళ అంజనేయులు, నాయకులు తక్కెళ్లపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

<u>*నడిగూడెం, మార్చి01,ప్రభాతవార్త :*</u>



మండలంలోని కాగిత రామచంద్రాపురం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం పాఠశాల పూర్వ విద్యార్థి బాణాల వంశీ ప్యాడ్‌లు, పెన్నులను ఉచితంగా అందజేశారు. 10వ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులంతా ఉత్తీర్ణులై పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహ కరించాలని ప్రధానోపాధ్యాయులు షేక్ ఇమామ్‌సాహెబ్ కోరారు. మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో బాణాల శ్రీనివాస్, అజిమతుల్లా,సైదా, పాల్గొన్నారు.

# నందికొండలో గృహజ్యోతి స్కీం కింద జీరో బిల్లుల జారి



<u>*నాగార్జునసాగర్, మార్చి 01, ప్రభాతవార్త:*</u>

గృహజ్యోతి స్కీం కింద జీరో బిల్లుల జారీ నందికొండలో ముమ్మరంగా కొనసాగుతుంది. నేటి ఉదయం నుంచి విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు జీరో బిల్లులు అందజేస్తున్నారు. తెల్లరేషన్‌కార్డు కలిగి ఉండి నెలకు 200 యూనిట్లు వినియోగించే గృహ విద్యుత్ కనెక్షన్లకు ఉచిత విద్యుత్ వర్తింపచేస్తున్నారు. ఈ స్కీమును ఫిబ్రవరి నెల 27న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించగా గత నెలలో విద్యుత్ వినియోగానికి సంబంధించిన బిల్లులో వినియోగించిన విద్యుత్‌కు ఎంత చార్జి అయిందో పేర్కొంటున్నారు. ఆ తర్వాత గృహజ్యోతి సబ్సిడీ కింద ఆ మొత్తాన్ని మైనస్‌గా చూపిస్తూ నెట్‌బిల్ అమౌంట్ జీరోగా చూపిస్తున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం ఉచిత విద్యుత్ స్కీమ్ అమలు చేయడంపై వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి అసిస్టెంట్ ఇంజనీర్ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ప్రజాపాలన సభల ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఈ స్కీం వర్తిస్తుందన్నారు. ఈ స్కీంకు అర్హతలు ఉండి ఈ పథకం లబ్ది పొందలేని వారికి తగిన సూచనలు చేస్తున్నారు. గృహజ్యోతి పథకం నిరంతరం ప్రక్రియ అని తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డు, కరెంట్‌బిల్లు నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ కె. గోవిందరెడ్డి, చిన్నారావు, బిల్ రీడర్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్ల పందాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

<u>*చిలుకూరు, మార్చి01,ప్రభాతవార్త :*</u>



మండలంలోని బేతవోలు గ్రామంలో కనకదుర్గమ్మ జాతర (బండ్ల పండుగ) సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రాష్ట్రాల స్థాయి ఎద్దుల బండలాగు బల ప్రదర్శనను కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. గ్రామం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా కలిసి కట్టుగా పండుగ వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రకళనాగయ్య, ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, మూసుకుల వీరారెడ్డి, ఎంపీటీసీలు వట్టికూటి ధనమూర్తి, సైదాబాబులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు లేక నెర్రెలిస్తున్న పొలాలు

<u>*గుర్రంపోడ్, మార్చి 01, ప్రభాతవార్త:*</u>

గుర్రంపోడ్ మండల పరిధిలో గల పలు గ్రామాలలో రైతున్నలకు సాగునీటి కష్టాలు మొదలయ్యాయి. గడిచిన 8ఏళ్ళలో ఎప్పుడు లేని విధంగా భూగర్భ జలాలు పాతాళానికి పడిపోయాయి. బావులు బోర్లు అడుగంటి పోతుండడంతో వరిచేలు పొట్ట దశలో ఎండిపోతున్నాయి. దీంతో పొలాలు కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. పలు గ్రామాలలో బోర్ల మీద ఆధారపడుతున్నారు. పొలాలు ఎండిపోకుండా కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికే ఎకరానికి 20 నుండి 25 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారు. కళ్ళముందే పంట చేను ఎండిపోతుంటే చూస్తూ ఉండలేక ఖర్చుకు వెనుకాడకుండా బోర్లు వేయడం వల్ల రైతులు లక్షల్లో డబ్బులు వృదా చేస్తున్నారు. ఇదేవిధంగా రైతులు కొన్నిచోట్ల చేసేదేమి



లేక ఎండిన పొలాలను పశువులకు గ్రాసంగా వాడుతున్నారు. మన మండల పరిధిలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రమంతట ఇదే పరిస్థితి నెలకొనడంతో రైతులు చేసేదేమి లేక తలలు పట్టుకుంటున్నారు.

# విద్యార్థులు సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు పొందాలి

<u>*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*</u>




ప్రతి విద్యార్థి తమ జీవితంలో ప్రత్యక్ష దైవాలు అయిన తల్లిదండ్రులను గౌరవిస్తూ వారి ఆశలు ఆశయాలను గుర్తించి మంచి ప్రవర్తనతో సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకొని తద్వారా వారి కలలను సహకారం చేయాలని శ్రీ చైలన్య పాఠశాల ఏజీఎం మురళీకృ పిలుపునిచ్చారు. స్థానిక శ్రీ చైతన్య పాఠశాల టాలెంట్ డిఎస్ బ్రాంచ్ నందు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా జరిగిన ఫ్యామిలీ పేస్ట్ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిధిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులను పాదపూజతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఆర్ఐ దండా వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ శేషుబాబు, డీన్ చంద్రశేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గురిజ శ్రీను మృతదేహానికి సిపిఐ(ఎం) నాయకుల నివాళి

<u>*చిట్యాల రూరల్, మార్చి 01, ప్రభాతవార్త:*</u>



చిట్యాల మండలంలోని బోయగుబ్బ గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సభ్యుడు గురిజ శ్రీను రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, పామనగుల్ల అచ్చాలు శుక్రవారం ఆ గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్ళి శ్రీను మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో చిన్నకాపర్తి గ్రామ నాయకులు కోనేటి రాములు, లోడె విష్ణుమూర్తి, శిరసు హన్మయ్య, రూపని ఇద్దయ్య, వీరమళ్ళ వెంకటేష్, దేశపాక సైదులు, వీరమళ్ళ చంద్రయ్య, గురిజ, బిక్షం తదితరులు ఉన్నారు.

# అంత్యక్రియల అనంతరం భోజనాలు పంపించిన బుసిరెడ్డి పౌండషన్

<u>*హాలియా, ప్రభాతవార్త. మార్చి 1:*</u>



అనుముల మండలం పంగవానికుంట గ్రామానికి చెందిన బైరు ఎల్లమ్మ (65) మృతి చెందగా, కుటుంబం అర్ధిక ఇబ్బంది ఉన్నందున విషయం తెలుసుకున్న బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శుక్రవారం అంత్యక్రియల అనంతరం భోజనాలను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అర్ధికంగా ఇబ్బందిపడే నిరుపేద కుటుంబానికి బుసిరెడ్డి పౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. అహంబ్రహ్మోస్మి భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నట్లు తలిపారు. సహాయం కోసం 9581742356 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బేతవోలులో వైభవంగా కనకదుర్గమ్మ జాతర





-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

-మంత్రముగ్ధులను చేసిన అర్చకస్వాముల మంత్రోచ్ఛరణాలు

-అధిక సంఖ్యలో అమ్మవారిని సేవలో తరించిన భక్తులు

చిలుకూరు,మార్చి01, ప్రభాతవార్త :

మండలంలోని బేతవోలు గ్రామంలో శ్రీకనకదుర్గమ్మ జాతర (బండ్ల పండుగ) శుక్రవారం వైభవంగా జరిగింది. కనకదుర్గమ్మ అమ్మవారికి భక్తులు పూజలు చేసి మొక్కులు చెల్లింమకున్నారు. అనంతరం వనభోజనానికి వెళ్ళారు. శుక్రవారం ప్రదబండ్లను తమ తమ ఇండ్ల వద్ద అలంకరించి దేవాలయం వద్దకు వెళ్ళి ప్రదర్శనలు చేసి బండ్లను అక్కడే వదలడం ఆచారం. జాతర సందర్భంగా గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి పూజలు చేశారు. పూజారి లక్ష్మప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

-పోటీపోటాగా కోలాట ప్రదర్శనలు

కనకదుర్గమ్మ జాతర సందర్భంగా వివిధ పార్టీల ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శనలు నిర్వహించారు. సీపీఐ కోలాట ప్రదర్శనను సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘన్న చంద్రశేఖర్, సీపీఐ సీపీఐ జిల్లా కార్యదర్శి పెదవాడ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ కోలాట ప్రదర్శనను జడ్పీటీసీ బొలిశెట్టి శిరీషనాగేంద్రబాబు, ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య ప్రారంభించారు. బీఆర్ఎస్ కోలాట ప్రదర్శనను ఆ పార్టీ నాయకులు పత్తిపాల వేణుయాదవ్, తాళ్ళూరి శ్రీనివాస్ ప్రారంభించారు. సీపీయం కోలాట ప్రదర్శనను మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రారంభించారు.

-భారీ బందోబస్తు

జాతర సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేటట్లు కోదాడ సీఐ రంజితారెడ్డి, చిలుకూరు ఎస్సై రాంబాబు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

## పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించిన యువతి



నడిగూడెం, మార్చి01,ప్రభాతవార్త :

చదువుకోవాలనే పట్టుదల .. ఉద్యోగం సాధించాలనే తపన .. ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగితే సాధించలేనిదంటూ ఉండదు. పుస్తకాలతో కుస్తీ పడితే ఉద్యోగం సాధించాలనే సంకల్పం ఉంటే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు. ఈ క్రమంలోనే మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన మండల మంగమ్మ అనే యువతి కోచింగ్ తీసుకోకుండానే 4 ఉద్యోగాలను సాధించింది. గ్రామస్తులంతా ఆమెను అభినందిస్తున్నారు. పట్టుదల ఉద్యోగాలు సాధించాలనే సంకల్పం మంగమ్మకు నాలుగు ఉద్యోగాలు సాధించేలా చేసింది. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం పరీక్షల్లో పీజీకు ఉద్యోగం సాధించింది. అంతేకాకుండా గురుకుల ఉపాధ్యాయుల నియామక ఫలితాల్లో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలను సాధించి గ్రామస్తులతో శభాష్ అనిపించుకుంది. ఉద్యోగం సాధించాలనే ఏకైక లక్ష్యంతో కోచింగ్ తీసుకోకుండానే పుస్తకాలతో కుస్తీ పట్టి ఉద్యోగాలు సాధించానని మంగమ్మ తెలిపింది. తన తండ్రి 10 సంవత్సరాల క్రితమే మృతిచెందగా .. తల్లి, సోదరి, సోదరిమణులు, స్నేహితులు, బంధువుల సహకారం తో విజయాన్ని సాదించానని ఆమె పేర్కొంది. జనరల్, జూనియర్ లెక్చరర్ ఫలితాల కోసం ఎదురు చూస్తున్నట్లు పేర్కొన్నారు. నాలుగు ఉద్యోగాలు సాదించడం పట్ల గ్రామస్తులు ఆమెను అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

మునగాల ప్రభాతవార్త:



ఫిబ్రవరి 28వ తేదీన ఖమ్మం సూర్యాపేట రహదారిపై మోతె గ్రామంలో అండర్ పాస్ వద్ద ఆటో బస్సు ఢీకొన్న ప్రమాదంలో రోజు కూలీ చేసుకుని బ్రతికే పేదలు మరణించిన ఐదుగురు కూలీలకు, ప్రమాదంలో గాయపడ్డ వారికి వెంటనే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం చేయించి, వారికి గ్రేషియా చెల్లించాలని శుక్రవారం మునగాల మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మిట్టగనపుల ముత్యాలు, జె.నరసింహారావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ సైదా, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, రైతు సంఘం మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

కోదాడ రూరల్, ప్రభాతవార్త :



మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. ఎస్సీ వర్గీకరణ సాధనలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగం వృధా కానివ్వమని, వారి ఆశయ సాధన కోసం పోరాడుతామని, జాతి భవిష్యత్తు కోసం పోరాడుతున్న మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆత్మగౌరవంతో జీవిస్తున్నామని తెలుపుతూ మాదిగ అమరవీరుల 30 సంవత్సరాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ పోరాటంలో యావత్ మాదిగ జాతి పాల్గొని సాధించుకుని మాదిగ అమరవీరులకు అంకితం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, బులియన్ మర్చంట్ నాయకులు, శాతవాహన టీసీ సంఘం, ఎల్‌హెచ్‌పీఎస్ నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి

నడిగూడెం, మార్చి01,ప్రభాతవార్త :



మండలంలోని చెన్నకేశవాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు గొట్టి మేరమ్మ మృతిపట్ల శుక్రవారం గ్రామంలో సంతాప సభ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి ఆమె చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. రాజీ లేని పోరాటాలు చేశారన్నారు. రెండవ సంఘ ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించిందని అన్నారు. అందరిని కలుపుకుపోతూ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసినా ఆమె మృతి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏపూరి సుదీర్, నాయకులు దున్న శ్రీను, పుల్లయ్య, ఉపేందర్, అర్జున్‌రావు, సుబ్బారావు, అంజి, వీరయ్య, విజయరామారావు, శ్రీను, అంబేద్కర్, గోవర్ధన్, సోమయ్య, చంద్రయ్య, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో ప్రతిభ చాటిన బాలికలు

నడిగూడెం, మార్చి01,ప్రభాతవార్త :



మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఐదుగురు బాలికలు కరాటేలో ప్రతిభను చాటుకున్నారు. బాలికల ఆత్మరక్షణకై తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల్లోని బాలికలకు కరాటే నేర్పించే కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగానే బాలికలు ప్రతిభను చాటారు. శుక్రవారం మిర్యాలగూడెంలో ప్రముఖ సినీ హీరో కరాటే కింగ్ డా.సుమన్ ఐదుగురు బాలికలకు ప్రశంసాపత్రాలు, బెల్ట్‌లు ప్రధానం చేశారు. బాలికలను అభినందించారు. ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమన్, శోటోకాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, క్రాఫ్ట్ టీచర్ షాకీర్, కరాటే మాస్టర్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## డాన్‌బోస్కో కళాశాలలో ఉచిత శిక్షణ

చందూరు రూరల్,1మార్చి,ప్రభాతవార్త:

చందూరు మున్సిపాలిటీ అంగడి పేట గ్రామంలో కేంద్రం ప్రభుత్వం ద్వారా ఉచిత శిక్షణను స్థానిక డాన్‌బోస్కో కళాశాలలో ఇవ్వబడుతుందని,16 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయసు కలిగి,పదవ తరగతి చదివిన యువతీ యువకులకు ఫిట్నెస్, ఫ్లవర్ డెకరేషన్,ఫుడ్ ప్రాసెస్ ట్రైనర్, కస్టమర్ కేర్ నాలుగు రకాల శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు డాన్‌బోస్కో కళాశాలలో సంప్రదించాలని వారు తెలిపారు.

## పోతురాజు చెరువుని పునరుద్దరణ చేయాలి

చిట్యాల, మార్చి01, ప్రభాతవార్త:



పట్టణంలోని పోతరాజు చెరువును పునరుద్దరణ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పోతరాజు చెరువును సందర్శించారు. చెరువులో వ్యర్ధాలను వేయడం వలన కుళ్ళి పోయిన కాలుష్యంగా మారి విషవాయువులతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని నీటిని తాగిన మూగజీవాలు మరణించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని మండల రెవిన్యూ, మున్సిపాలిటీ అధికారుల దృష్టి తీసుకుపోయినప్పటికీ సమస్య పరిష్కారం చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండలాధ్యక్షులు బోలుగూరు లింగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.కె. షరీఫ్, గుండాల సత్తయ్యలు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల, మార్చి01, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పట్టణంలోని 103, 104, 105 బూతులలో మెగా బస్తీ సంపర్క్ అభినవ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో అత్యధిక స్థానాలకు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్, భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మైళ్ళ నరసింహ, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు జోగు శేఖర్, పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ శ్రీను, కుక్కల బాలమని, కుక్కల నాగరాజు, పాల రవివర్మ, సంచు శ్రీను, బట్టి రమేష్, పిల్లి రవి, సందీప్, గణేష్, రాజు, సందీప్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రేషాన్ షాపుల ఆకస్మిక తనిఖీ

చిట్యాల, మార్చి01, ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రభుత్వ చౌక దూరాల దుకాణం 1 మరియు 3,4లను జిల్లా పౌరసరఫరాల అధికారి వి. వెంకటేశ్వర్లు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వ హించారు. జిల్లాలోని అందరూ రేషన్ దుకాణాలు ఈరోజు నుండి ఓపెన్ చేసి కార్డుదారులకు రేషన్ సరఫరా చేయవలసిందిగా రేషన్ డీలర్లను ఆదేశించారు. అదేవిధంగా ఎక్కడైనా రేషన్ దుకాణాల్లో పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసేటటువంటి డీలర్ ఉన్నట్లయితే వారి యొక్క ఆథరైజేషన్ రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆథరైజేషన్ గడువు ముగిసే డీలర్లు నెలాఖరులోగా ఆథరైజేషన్ రెన్యూవల్ చేసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. లింగస్వామి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆస్తి పన్ను వడ్డీపై 90శాతం రాయితీ

చిట్యాల, మార్చి 1, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆస్తి పన్ను వడ్డీపై 90శాతం రాయితీ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ వీరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 23 వరకు గల ఇంటి పన్నుపై వడ్డీ రాయితీ ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రోడ్డు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నార్కట్‌పల్లి, మార్చి 1 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులలో భాగంగా అమ్మనబోలు క్రాస్ రోడ్డు వద్ద జరుగుతున్న సైడ్ డ్రైనేజి పనులను కాంట్రా క్టర్లు ఇష్టారాజ్యంగా జరుపుతున్నారని, దానిని అరికట్టి ప్రణాళిక ప్రకారం నిర్మాణాలు జరిగేలా చూడాలని కోరుతూ నార్కట్‌పల్లి పట్టణ వాసులు శుక్రవారం స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశంను కలిశారు. కాంట్రాక్టరు పక్షపాత ధోరనిగా పని చేస్తూ అక్రమంగా కట్టడం చేస్తున్నారని, ఆయనపై తగిన చర్యలు తీసుకుని అందరికీ న్యాయం చేయాలని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ తప్పక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఇడుకుళ్ళ భిక్షమయ్య, కర్నాటి శ్రీనివాస్, రమాదేవి, బండారు రమేష్, శేఖర్, సిరిశెట్టి కిషోర్ తదితరులు ఉన్నారు.

## క్యాన్సర్ చికిత్సకు తన వంతు ఆర్థిక సహాయం అందించిన దాత

నార్కట్‌పల్లి, మార్చి 1 ప్రభాతవార్త



మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన ఖమ్ముంపాటి వెంకన్న కదు పేద కుటుంబానికి చెందిన వారు. ఆయన క్యాన్సర్ ఫోర్త్ స్టేజ్‌తో బాధపడుతున్నారు చికిత్స నిమిత్తం తనకు ఆర్థిక స్థోమత లేనందున ఆయనకు దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన విధంగా సహాయం చేయాలని చిట్యాల మార్కెట్‌కమిటి మాజీ డైరెక్టర్ పజ్జూరి నర్సిరెడ్డి కోరారు. శుక్రవారం ఆయకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

## మందుబాబులకు అడ్డాగా ఎంజిము విశ్వవిద్యాలయం

**నార్కట్‌పల్లి, మార్చి 1 ప్రభాతవార్త :** మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలోని బాలికల వసతి గృహం ఆవరణలో చీకటి పడగానే మందుబాబులకు అడ్డాగా మారింది. ప్రతిరోజు రాత్రి అక్కడి నుంచి వెళ్లాలంటే విద్యార్థులు భయంతో వెళ్ళడం లేదు. కొంతమంది యునివర్సిటీతో సంబంధంలేకుండా వచ్చి ధూమపానం చేస్తూ పీకలదాకా తాగి హాస్టల్లో ఉన్న విద్యార్థినులకు తీవ్రంగా ఇబ్బంది కలగజేస్తున్నారు. పలుమార్లు యూనివర్సిటీ యాజమాన్యానికి చెప్పినా పట్టించుకోకపోవడంతో విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.








## వడ్డీ రాయితీని సద్వినియోగం పరుచుకోవాలి

చిట్యాల, మార్చి 1, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆస్తి పన్ను వడ్డీపై 90శాతం రాయితీ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ వీరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 23 వరకు గల ఇంటి పన్నుపై వడ్డీ రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పిజి మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదా

నార్కట్‌పల్లి, మార్చి 1 ప్రభాతవార్త

ఈ నెల 4 నుండి జరగవలసిన మహాత్మాగాంధి యునివర్సిటీ మొదటి సెమిస్టర్ పరీక్షలను మార్చి 11 నుండి నిర్వహించనున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి డా॥జి.ఉపేందర్ రెడ్డి ప్రకటించారు. వివిధ విద్యార్థి సంగాల అభ్యర్థన మేరకు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మరియు అధికారులు చర్చించిన మీదట నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షల యొక్క పూర్తి టైం టేబుల్‌ను ఎంజియు వెబ్‌సైట్లో పొందుపరిచినట్లు తెలిపారు.

ఫోటో రైటప్: చిట్యాల రూరల్ 2

## పట్టు బట్టారు...కొలువులు కొట్టారు

ఒకేసారి మూడు ఉద్యోగాలు ఎంపిక

చిట్యాల రూరల్, మార్చి 01, ప్రభాతవార్త:




ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే గగనం. అలాంటిది వరుసగా మూడు ఉద్యోగాలు సాధించారు. గురువారం ప్రభుత్వం విడుదల చేసిన టిజీటి, పిజిటి, జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన సిలువేరు గోపాల్ చంద్రకళ దంపతుల మూడవ కుమార్తె సిలివేరు సుష్మ, ఉరుమడ్ల గ్రామానికి చెందిన యళ్ళపంతుల్ ఉమామహేశ్వర్ భార్య హరితలు ఎంపికై ఒకేసారి మూడు ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలిచారు. ఒకేసారి మూడు ఉద్యోగాలకు ఎంపికైన యువతులను ఆయా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

## దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ మైనారిటీలకు కేటాయించాలి



**డిండి,మార్చి 1, ప్రభాతవార్త** దేవరకొండ నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ముస్లింలకే కేటాయించాలని డిండి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకొండలో మార్కెట్ కమిటీ ఏర్పాటు చేసినప్పటి నుండి నేటివరకు ముస్లింలకు మార్కెట్ కమిటీలో తగు ప్రాధాన్యత కల్పించలేదని, ఈసారి కచ్చితంగా దేవరకొండ శాసనసభ్యులు నేనావాత్ బాలునాయక్ ప్రత్యేక చొరవ చూపి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మైనార్టీలకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఉమర్, మొహమ్మద్ ఖయ్యూం, బాబా, మహమ్మద్ కరీం, మహమ్మద్ రహీం, మహమ్మద్ పసీన్, మహమ్మద్ అయుబ్ ఖాన్, మహమ్మద్ అఫ్రోచ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

## తరలివెళ్లిన కార్యాలయాలను తీసుకొస్తా.. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**
పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వెనుక భాగంలో నూతనంగా మంజూరైన ఆధార్ సెంటర్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో చాలా సంవత్సరాలుగా సుల్తానాబాద్‌లో ఆధార్ సెంటర్ ఉండేదని, గత ప్రభుత్వం, నాయకుల నిర్లక్ష్యంతో ఆధార్ సెంటర్ వేరే ప్రాంతానికి తరలి పోవడంతో సుల్తానాబాద్, ఎలిగేడు మిగతా మండలాల ప్రజలకు ఆధార్ సెంటర్ లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. పట్టణంలో చాలా ప్రభుత్వ కార్యాలయాలు గతంలో ఉన్న ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో చాలా కార్యాలయాలు వేరే ప్రదేశాలకు తరలి పోయాయని, వాటి అన్నింటిని తిరిగి సుల్తానాబాద్ తీసుకొస్తానని ఎమ్మెల్యే అన్నారు. పట్టణంలో ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులు ఆగనివి ఏవి ఉన్నాయో వాటిని సంబంధిత మంత్రితో మాట్లాడి ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగేలా కృషి చేస్తానని అన్నారు. ఎండాకాలంలో సుల్తానాబాద్ పట్టణ ప్రజలకు మంచినీటి సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, తహశీల్దార్ మధుసూదన్, కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, వేగోళం అబ్బయ్య, పన్నాల రాములు, దామోదర్ రావు, కుమార్ కిషోర్, రాజలింగం, తిరుపతి, కౌన్సెలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నిరుద్యోగులకు స్ఫూర్తిగా ఎర్రగొల్ల విజయలక్ష్మి

-మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలిచిన గృహిణి

-ప్రణాళిక బద్ధంగా చదివితే విజయం మనదే .. విజయలక్ష్మి



**కోదాడ రూరల్, ప్రభాతవార్త :**
ప్రభుత్వ ఉద్యోగాలు రావడం లేదని నిరాశ నిస్పృహలు చెందుతున్న నిరుద్యోగ యువతకు కోదాడ మండలం అడ్లూరు కాలనీకు చెందిన ఎర్రగొల్ల విజయలక్ష్మి స్ఫూర్తిగా నిలుస్తుంది. ఇటీవల విడుదల అయిన గురుకుల నియామకాల్లో ఏకంగా మూడు ఉద్యోగాలు సాధించి గ్రామానికి వన్నె తెచ్చింది. పీజీటీ, టజీటీ, జేఎల్ మూడు ఉద్యోగాలు సాధించింది. ఈ సందర్భంఆ విజయలక్ష్మి మాట్లాడుతూ .. ఉద్యోగాల సాధనకు కుటుంబం బరువు బాధ్యతలు అడ్డం కాదని, ఏకాగ్రతతో ప్రణాళిక బద్ధంగా చదివితే విజయం సులభం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేసింది. భర్త పాశం రామాంజీ సహకారంతోన ఉద్యోగాలకు పక్కా ప్రణాళికతో చదివానని తెలిపారు. ఈ సందర్భంగా విజయలక్ష్మిని బంధువులు, మిత్రులు అభినందించారు.

# మూడు గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమి పూజ

## పాల్గొన్న ఎంపిపి, జడ్పిటిసి, కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు బండలింగంపల్లి, సింగారం గ్రామాల్లో 15లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎంపిపి పిల్లి రేణుక కిషన్, జడ్పిటిసి చీటీ లక్ష్మణ రావు, సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డిలు శుక్రవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. బండలింగంపల్లి, సింగారం ఒక్కొ గ్రామంలో 5లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ పనులను, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గౌడ సామాజిక వర్గానికి చెందిన శ్మశాన వాటిక నిర్మాణంకు 5లక్షల రూపాయల వ్యయంతో పనులను చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సింగల్ విండో చైర్మన్ కృష్ణా రెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు కొత్తపల్లి పద్మ దేవయ్య, మధు, మాజీ సర్పంచ్ జి.మల్లేశం, ఎం.నర్సాగౌడ్, మాజీ ఉప సర్పంచ్ ఉస్మాన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు షేక్ గౌస్ బాయి, పందిళ్ల లింగం గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నిబాబు, గౌడ సంఘం అధ్యక్షులు నాగుల ప్రదీప్ గౌడ్, గంట వెంకటేష్ గౌడ్, నాగుల తిరుపతి గౌడ్, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, గంట బుచ్చాగౌడ్, షేక్ మహబూబ్, గఫర్ బాయి, ఆంజనేయులు గౌడ్, ఎల్లాగౌడ్, అంతేర్పుల గోపాల్, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, సోషల్ మీడియా కన్వీనర్ రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులున్నారు.



# ఆల్ఫోర్స్‌లో ఘనంగా ఫేర్వెల్ డే

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**



ఆల్ఫోర్స్ పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థుల ఫేర్వెల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యం దిశగా పయనించాలని సూచించారు. విద్యార్థులు ఫేర్వెల్ డేలో ఉత్సాహంగా పాల్గొని ఆట పాటలతో నృత్యాలు చేస్తూ హంగామా చేశారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుల సంఘాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

## జడ్పిటిసి నాగం



**చందుర్తి, ప్రభాతవార్త:**
కుల సంఘాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని, అలాగే గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆవరణలో జిల్లా పరిషత్ నిధులు 1.50లక్షల రూపాయలతో బోరు మోటార్ ఏర్పాటుకు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జడ్పిటిసితోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులను ముదిరాజ్ సంఘ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు పులి సత్యం గౌడ్, దూది శ్రీనివాస్ రెడ్డి, గొట్టె ప్రభాకర్, ఇందూరి మధు, దారం హన్మంత రెడ్డి, జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ పిట్టల బాబు, ముదిరాజ్ సంఘ మండల నాయకులు తుపాకుల రవి, సభ్యులు జంగిలి సురేష్, మామిడి రాములు, శంకర్ తదితరులున్నారు.

# విద్యార్థులు మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలి

## వార్డెన్ రవీంద్ర స్వామి



**చందుర్తి (రుద్రంగి), ప్రభాతవార్త.**
మార్చి 18వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని రుద్రంగి ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహ అధికారి రవీంద్ర స్వామి అన్నారు. శుక్రవారం సాయంత్రం 10వ తరగతి విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాస్తే మంచి మార్కులు వస్తాయని అన్నారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తుతే ఉపాధ్యాయుల సలహాలు తీసుకోవాలని అన్నారు.

# ఐపిఎస్ పాఠశాలలో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత

## డైరెక్టర్ సంజీవ్ కుమార్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**
ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని గ్రామీణ క్రీడాకారులు సైతం రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నారని పాఠశాల డైరెక్టర్‌మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియ అన్నారు. స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో అన్యువల్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు కబడ్డీ, కోకో, వాలీబాల్, రన్నింగ్, డాడ్జ బాల్, స్కిప్పింగ్ మొదలైన క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆర్జీ I జిఎం కార్యాలయం ముందు ధర్నా

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
సింగరేణి కార్మికులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలపై సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, ఆర్జీ 1 కార్యదర్శి మెండే శ్రీనివాస్ మాట్లాడుతూ రామగుండం రీజియన్‌లోని కార్మిక కుటుంబాలకు మురుగునీరు సరఫరా అవుతుందని పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేసిన ఫలితంగా ఆరో ప్లాంట్లు సాంక్షన్ చేసి, ఐదు మాత్రమే అందుబాటులోకి తీసుకు వచ్చారని, మిగతా 5 అందుబాటులోకి వెంటనే తీసుకు రావాలని డిమాండ్ చేశారు. మంచినీటి శుద్ధి కేంద్రం 20 కోట్లతో ఆరు నెలల క్రితం టెండర్ అవార్డు అయినప్పటికీ ఇప్పటికీ ప్రారంభం కాలేదని,



వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తదితర 11 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఈ సందర్భంగా ఎజిఎం పర్సనల్ లక్ష్మీనారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి రాజమౌళి, ఆసరి మహేష్, ఎస్.కె.గౌస్, శంకర్, వంగలరాములు, తిప్పారపు రాజు, దాసరి సురేష్, సాయికృష్ణ, నంది నారాయణ, అన్నం శ్రీనివాస్, మల్లేష్, సమ్మయ్య, సాగర్, బండారి సత్తి తదితరులున్నారు.

# ఆర్థికంగా ఉన్నవారు నిరుపేదలను ఆదుకోండి

...సిఐ వెంకటయ్య

...గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

చండూరు,1మార్చి,(ప్రభాతవార్త):
రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల 20మంది నిరుపేదలకు ఒక్కొక్కరికీ వెయ్యి రూపాయల విలువగల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు జనవరి నెల 1వ తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నాడు గాంధీజీ విద్యాసంస్థల యందు మూడవ నెల పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ అట్టి వెంకటయ్య, తెలంగాణ ఉద్యమకారుడు శిరంశెట్టి శ్రీధర్‌బాబులు హాజరై మాట్లాడుతూ నాలుగు పైసలు సంపాదించగానే అయినవారిని మర్చిపోతున్న నేటి రోజుల్లో తన కండ్లముందు పేదరికంతో అల్లాడుతున్నవారికి ఆసరాగా ఉండాలన్న ధ్యేయంతో డాక్టర్ కోడి శ్రీనివాసులు స్థాపించిన గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు.మానవుడు భూమి మీదకు వచ్చేటప్పుడు ఏమీ తీసుకురాడని మరణించేటప్పుడు ఏమీ తీసుకెళ్లడని,



ఉన్నంతవరకు పేదలకు సేవ చేస్తూ బతకాలని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువ మందికి సేవ చేసే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు,గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ చెరుపల్లి రామయ్య,సత్యనారాయణ మూర్తి,ఋషిపాక యాదగిరి, బోడ విజయ్,తదితరులు పాల్గొన్నారు.




## యువత క్రీడల్లో రాణించాలి

... క్రీడా సామాగ్రి పంపిణీ

....బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరసింహారావు

నాంపల్లి,1మార్చి,(ప్రభాతవార్త):
గ్రామీణ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడారంగంవైపు దృష్టి సారించి రాణించాలని, భవిష్యత్తులో గొప్పస్థాయికి వెళ్లాలని బిఆర్ఎస్ నాంపల్లి మండల అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు యువక్రీడాకారులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం నాంపల్లి మండలంలోని యువ క్రీడాకారులకు



వాలీబాల్, క్రికెట్ క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు.అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కెజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కూసు కుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ప్రతి గ్రామంలో యువతను, క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బెల్లి సత్తయ్య,ఎద్దుల పృధ్విరాజ్, నేరెళ్ల సైదులు, పాలకవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటమిని గెలుపునకు బాట వేసుకున్నాడు..

ఒకేసారి 3 ఉద్యోగాలు సాధించాడు...

**డిండి, మార్చి 1, ప్రభాతవార్త** ఇతడు ఏకంగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు, ప్రభుత్వ ఉద్యోగమా వామ్మో సమయం వృధా అని భయపడుతున్న రోజుల్లో ఈ ఘనత సాధించాడు, ప్రభుత్వం ఇచ్చే చాలీచాలని నోటిఫికేషన్‌లతో అందులోనూ కట్ ఆఫ్ మార్కులతో సతమతమవుతూ ఎన్నిసార్లు పోటీ పరీక్షకు పదును పెట్టి సిద్ధమైన ఒకటి రెండు మార్కుల వ్యవధిలో కూడా ఉద్యోగం ప్రయత్నం విఫలం అవుతూ చాలావరకు యువకులు ప్రైవేట్ రంగ సంస్థలలో ఉద్యోగులుగా స్థిరపడుతున్నారు, ఇలాంటి పరిస్థితుల్లో ఒక ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడమే కష్టం అవుతుండగా, ఓ వ్యక్తి ఏకంగా 3 ప్రభుత్వ ఉద్యోగాలకి అర్హత సాధించి ఆదర్శంగా నిలిచాడు, వివరాల్లోకి వెళితే డిండి మండల కేంద్రానికి చెందిన నిరుపేద రైతు(కూలీ) కుటుంబమైన నల్ల గంతుల పుల్లయ్య రాములమ్మ రజక దంపతులకు మూడవ సంతానంగా నల్లగంతుల మల్లేష్ ఏకంగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించి అభినందనలను అందుకుంటూ స్థానిక యువతకి ఆదర్శవంతంగా నిలిచాడు, సాధించిన మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా మెరిట్ మార్కులు రావడం ఎంతో ఆనందంగా ఉందని తమ ఆనందాన్ని మల్లేష్ శుక్రవారం వ్యక్తం



చేశారు, ఎలాంటి కోచింగ్ లేకుండానే ఈ ఉద్యోగాలను సాధించాడు, డిండి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి, ప్రభుత్వ జూనియర్ కళాశాల నేరేడుచర్ల లో ఇంటర్మీడియట్, హైదరాబాద్ సిటీ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాదులో పీజీ, ప్రగతి కాలేజ్ అచ్చంపేటలో బీఈడీ పూర్తి చేశాక,అచ్చంపేటలో వివిధ ప్రైవేట్ కాలేజీలలో లెక్చరర్ గా ఉద్యోగం చేస్తూ వివాహం చేసుకున్నాడు, భార్య ఇద్దరు పిల్లలను పోషిస్తూ నిరాశ చెందకుండా ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే తపన ఉండేది, తర్వాత హైదరాబాదులో మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో బీటెక్ లో ఇంగ్లీష్ బోధకులుగా పనిచేసి ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని పట్టు విడువని విక్రమార్కుల సమయాన్ని వృధా చేయకుండా తక్కువ వేతనంతో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ తమ కుటుంబాన్ని పోషిస్తూ వచ్చాడు, అదే సమయంలో జేఎల్,పిజిటి,టీజీటీ ప్రభుత్వ నోటిఫికేషన్ రావడంతో ఎలాంటి కోచింగ్ లేకుండానే ఇంగ్లీష్ సబ్జెక్టుకు ప్రిపేర్ అయ్యాడు, చివరికి 3ఉద్యోగాలలో విజయం సాధించాడు, అత్యున్నత ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించిన సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు,

## డీఎస్సీ ద్వారా పోస్టుల భర్తీ హర్షనీయం

జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి

కట్టంగూర్, మార్చి 1, ప్రభాతవార్త
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 83 రోజులలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 11062 పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్‌ను విడుదల చేయడం హర్షనీయమని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అంటే ప్రజాపాలన ఇందుకు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌యే నిదర్శనమన్నారు. గత పదేళ్ల పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 5089 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ వేసిందన్నారు. వరుస నియమకాలతో యువతకు



అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డి పాత దరఖాస్తులు చెల్లుబాటులో ఉంటాయని... కొత్త డీఎస్సీకి వాటిని పరిగణలో నికి తీసుకుంటామని విద్యాశాఖ చెప్పి, పాత అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారని ఇది నిరుద్యోగులపాలిట కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత అని గుర్తుచేశారు. ఈ ఉద్యోగ నియామకాలను నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రెడ్డిపల్లి వీరస్వామి కోరారు.

## శంకర్ మృతి బాధాకరం

...మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

..కాయితి జితేందర్‌రెడ్డి

చింతపల్లి,1మార్చి,(ప్రభాతవార్త):
చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన కాశిమళ్ల శంకర్ మృతి బాధాకరం అని మాజీ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంత్యక్రియల కోసం తక్షణ సాయంగా 5 వేల రూపాయలను అందజేశారు. గ్రామంలో ప్రజలు ఏ ఆపదలో ఉన్నా తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.వారి వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## దేవస్థాన ప్రాంగణంలో సిసి కాంక్రీట్ బెడ్

నాంపల్లి,1మార్చి,(ప్రభాతవార్త):



శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి శివాలయం నాంపల్లి దేవస్థాన ప్రాంగణంలో కుంభం కృష్ణారెడ్డి సహకారంతో సుమారు రూ.2 లక్షల పైచిలుకు వ్యయంతో సిసి కాంక్రీట్ వేయడం జరుగుతుందని దేవస్థాన కమిటి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటి సభ్యులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పందెనపల్లి వాసికి డాక్టరేట్

కట్టంగూర్, మార్చి 1, ప్రభాతవార్త
మండలంలోని పందనపల్లి గ్రామానికి చెందిన ఆవుల కిరణ్ బయోటెక్నాలజీలోని వైరాలజీ విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్నాడు, ఒడిస్సాలోని బయోటెక్నాలజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ భువనేశ్వర్ లో జీవ సాంకేతిక విజ్ఞాన విభాగంలో డాక్టర్ సయ్యద్ గులాం హుస్సేన్ పర్యవేక్షణలో (హైపటైటీస్ సీ-వైరస్ రూపాంతరం) అంశంపై పరిశోధన పూర్తి చేసి సమ ర్పించిన గ్రంథానికి డాక్టరేట్ దక్కింది. డాక్టరేట్ పట్టా అందుకున్న కిరణ్‌తో పాటు తల్లిదండ్రులు ఆవుల నర్సింహ్మ, లక్ష్మిలను శుక్రవారం మల్లికార్జున యాదవ ఆధ్వర్యంలో పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మా నించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి ముప్పిడి యాదయ్య, సారెగొల్ల సంకటి నాగరాజు, కంకణం గొల్ల గజ్జి లింగయ్య, సభ్యులు గజ్జి రవి, గంట ప్రవీణ్, కావటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

డిండి, మార్చి 1, ప్రభాతవార్త
మండలకేంద్రంలోని దొంతినేని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పేపర్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ రోజున 358 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా 335 మంది మాత్రమే హాజరయ్యారు. పరీక్షకు ఆబ్సెంట్ అయినవారు 23మంది ఉన్నారని కళాశాల ప్రిన్సిపల్ తాడిశెట్టి నరసింహ తెలిపారు.

# ఆరు గ్యారెంటీల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది

## .ఎంపిపి,జెడ్పీటిసి



త్రిపురారం,1మార్చి,ప్రభాతవార్త: ఆరు గ్యారెంటీల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఎంపిపి అనుముల పాండమ్మ,జెడ్పీటిసి ధనావత్ భారతిలు అన్నారు.శుక్రవారం స్థానిక ఇందిరమ్మ కాలనీలో గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో విద్యుత్ బిల్లులను వినియోగదారులకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా 90 రోజుల్లోనే నాలుగు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. మిగిలిన రెండు గ్యారెంటీలను ప్రభుత్వం త్వరలో అమలు చేస్తుందన్నారు.పథకంలో భాగంగా 200 యూనిట్లవరకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రజా పాలన ధరఖాస్తులను అనుసరించి ప్రస్తుతం అర్హులైన వారందరికీ జీరో బిల్లులను అందిస్తున్నట్లు తెలిపారు. ఏఈ ఎన్. రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని 8232 మంది గృహ వి నియె ాగదార ులకుగాను ప్రజా పాలన ధరఖాస్తులను అనుసరించి 4870 మంది అర్హులైన విని యోగ దారులకు జీరో బిల్లులను అందించనున్నట్లు తెలిపారు. మిగిలిన వినియో గదారులలో కొంత ``మంది వివిధ సాంకేతిక కార``ణాల తో అర్హత పొం దలేక పోం యనప్పటికీ వారిలో అర్హులు ఉంటే విద్యుత్ కనెక్షన్ నెం బర్, ఆధార్,రేషన్ కార్డుతో మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన లాగిన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ధనావత్ భాస్కర్ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుముల శీను,కసిరెడ్డి నరేష్, పిబి రవి, అనుముల వెంకట్‌రెడ్డి, నగిరి శ్రీను, తదితరులు ఉన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

## ..ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట,1మార్చి,ప్రభాతవార్త: చందంపేట మండలంలోని పొగిళ్ల(చెంచుకాలనీ),రేకులవలయం (చెంచుకాలనీ),పాత కంబాలపల్లి (చెంచుకాలనీ),రేకల గడ్డ,చిత్రియాల,పెద్దమూల,గాగిళ్లపురం,గన్నేర్లపల్లి, (చెంచుకాలనీ),మానవత్ తండా గ్రామాలలో రూ.2 కోట్ల 11 లక్షల వ్యయంతో సిసి రోడ్లు,అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేకులవలయంలో చెంచులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు `న్నారు.వ ంచినీరు.పోడుభూమల సమస్యలను ఎమ్మెల్యేకు వారు వివరించగా, తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో అభివృద్ధి.సంక్షేమం రెండు ప్రజల చెంతకు చేరేలా ప్రభుత్వ యంత్రాంగం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రియాల పిఏసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, ఎంపిపి పార్వతి చందునాయక్, జెడ్పీటిసి బుచ్చి లచ్చిరాం నాయక్, దేవరకొండ ఏఎంసి మాజి చైర్మన్ వెంకటయ్యగౌడ్,పిసిసి



మాజి అధికార ప్రతినిధి ఎంఏ సిరాజ్‌ఖాన్,తిమ్మాపురం పిఏసిఎస్ చైర్మన్ బండ శ్రీశైలంయాదవ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ లచ్చిరాం నాయక్,ఎంపిటిసి కోటి లక్ష్మణ్ నాయక్, మంజుల మోతిలాల్,రజిత రామకృష్ణారెడ్డి, మాజి సర్పంచులు లింగాల వెంకటయ్య,లోకేష్ నాయక్,మద్దిమడుగు రవి, బిక్యానాయక్,రాము నాయక్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు రమేష్‌నాయక్ ,రామావత్ సాయి, కేతావత్ లాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిం చెరువుపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతి

### -నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మందుల సామేలు హామీ
### -జర్నలిస్టుల భద్రతకు భరోసా
### -నీటి వనరులను దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

నాగారం ప్రభాతవార్త: వర్ధమానుకోట గ్రామంలోని పెద్దిన్ చెరువు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామేలు జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. నాగారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులు శుక్రవారం ఫణిగిరి గ్రామంలో ఎమ్మెల్యే సామేలును కలిసి వినతిపత్రం సమర్పించారు. వర్ధవ ానుకోటలోని అతిపెద్ద చెరువు నుంచి చేపల కాంట్రాక్టర్ అక్రవ ంగా నీటిని విడుదల చేస ్తున్నాడని, దీనికి సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు సహ కరిస్తున్నారని వినతిపత్రంలో పేరొ ్నన్నారు. కాంట్రాక్టర్‌తో కు మ్మక్కైన ఒకరిద్దరు వ్యక్తులు డీఈ పిచ్చయ్యను తప్పుదోవ పటిస్తూ అక్రమాలకు పాల్పడ ుతున్నారని వారు ఎమ్మెల్యేకు వివరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపధ్యంలో మూసి వాగులోకి ఎస్సారెస్పీ జలాలు విడుదల ద్వారా ఎమ్మెల్యే వ్యవసాయ రంగానికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. సహజ వనరుల పరిరక్షణకే ఎజెండాగా గెలిచిన తమరి లక్ష్యాలను కొందరు స్వార్థపరులు నిర్వీర్యం చేస్తున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. ఉద్యమ నేత సామేలు స్ఫూర్తి మేరకు నియోజకవర్గంలోని అన్యాయాలను ప్రశ్నిస్తున్న తమపై బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్నారని విలేకరులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. కాంట్రాక్టర్ చేతిలో కీలుబొమ్మగా మారి మీడియాను ప్రతిష్టపాలు చేస్తున్న వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇరిగేషన్ శాఖ డీఈ పిచ్చయ్యను విధుల నుంచి తప్పించి, ఉన్నతాధికారుల ద్వారా చెరువుపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కొందరు ప్రైవేటు వ్యక్తులు విలేకర్లను బెదిరించడం, ఇరిగేషన్ డీఈ మీడియాకు దురుద్దేశాలు ఆపాదించడం వల్లే నిష్పాక్షిక దర్యాప్తు కోరుతున్నామని ఎమ్మెల్యేకు వారు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి తక్షణమే సంబంధిత శాఖ అధికారులతో చర్చించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో సహజ వనరుల పరిరక్షణలో రాజీ ఉండబోదని ఆయన స్పష్టం చేసినట్లు వారు పేర్కొన్నారు. అలాగే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, భద్రతకు ఎమ్మెల్యే సామేలు హామీ ఇచ్చినట్టు విలేకరులు ప్రకటించారు. వినతిపత్రం అందజేసిన వారిలో జర్నలిస్టులు లక్ష్మణ్, నరేష్, వెంకన్న, అంజి మహేందర్, జోసఫ్ జానీ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## -ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం ప్రభాతవార్త:



అధికారులు బాధ్యతతో పనిచేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ.. నూతన ఇసుక పాలసీ వచ్చే వరకు ఒక్క ఇసుక ట్రాక్టర్ కూడా నడవద్దని స్థానిక ఎస్ఐ, తహసిల్దార్ అన్వర్ హుస్సేన్‌కు సభాముఖంగా తెలిపారు. అనంతరం ఇరిగేషన్ ఏఈ, మిషన్ భగీరథ ఏఈలు వారి పనుల విషయంలో జాప్యం చేస్తున్నారని నా దృష్టికి వచ్చిందని, ఇక నుండి జాప్యం లేకుండా మండల పరిధిలోనే ఉంటూ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని మందలిస్తూ.. శాలిగౌరారం ప్రజాఎక్టుకు కేటాయించిన రూ.6కోట్లలో రెండున్నర కోట్లు ఖర్చు కాగా మిగిలిన నిధుల వివరాలను అడగగా ఎటువంటి సమాధానం చెప్పక పోవడంతో రెండు రోజులలో పూర్తి వివరణ ఇవ్వాలని ఇరిగేషన్ బోర్డు ఏఈని హెచ్చరించారు. అనంతరం మిషన్ భగీరథ పైపుల లీకేజీ, నీటి సరఫరాలో గల లోపాలపై మిషన్ భగీరథ ఇంట్రా ఏఈని వివరణ అడగగా అరకొర సమాధానాలు చెప్పడంతో ఇకనుండి ఇలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పిటిసి, వైస్ ఎంపీపీ కందుల అనిత, ఎంపీడీవో రేకల లక్ష్మ్య, తహసిల్దార్ ఎండి.అన్వర్ హుస్సేన్, డిప్యూటీ తహసిల్దార్ అబ్దుల్ సత్తార్, వ్యవసాయ అధికారి సౌమ్య శృతి, ఏపీఎం జానకి, ఏపీవో జంగమ్మ, ప్రాథమిక పశు వైద్యాధికారి డాక్టర్ శరణ్య తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఆయకట్టు గ్రామాలకు త్రాగు సాగు నీటి సమస్య పరిష్కరించాలి

పెన్‌పహాడ్,1మార్చి,ప్రభాతవార్త:




సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని రైతులకు సాగు,తాగు నీటిని అందించాలని సిపిఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు.శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎండలు తీవ్రంగా ఉన్నాయని,చాలా గ్రామాలలో మంచినీటి సమస్యతో బాధపడుతున్న పరిస్థితి ఉందన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా ఆగిపోవడం,చేతి పంపులులేక గత్యంతరం లేని పరిస్థితుల్లో బావుల వద్ద నుండి బిందెలతో బారులు కట్టి రోజంతా నీటిని తీసుకెళుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.గిరిజన తండాలలో పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని ఆయన తెలిపారు.చేతికి వచ్చిన పంట కళ్లముందే ఎండిపోయి పశువులకు ఆహారంగా మారుతుంటే రైతులు దిగులతో ఉన్నారని తెలిపారు. జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జోక్యం చేసుకుని ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మ జిల్లా మంత్రులు సాగర్ ఎడమ కాలువ ద్వారా నేరుగా పాలేరుకు తీసుకువచ్చి చెరువులు,కుంటలు నింపుకుని సాగు తాగు నీరు సమస్య లేకుండా చేసుకున్నారని, ఉమ్మడి జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు ముఖ్యమంత్రిలో మాట్లాడి సాగర్ నీరు ప్రజలకు అందేలా చూడాలని అన్నారు. ఈ సమావేశానికి కొందమీది రాములు అధ్యక్షత వహించగా, సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటి సభ్యులు ధనియాకుల శ్రీకాంత్, వేరబోయిన రవి, మడ్డి అంజిబాబు, గుంజ వెంకటేశ్వర్లు, గుర్రం గోపాల్‌రెడ్డి,బొమ్మిరెడ్డి గోపిరెడ్డి,నెమ్మాది లక్ష్మి,ఇరుగు రమేష్, నెమ్మాది పీరయ్య, నకిరేకంటి భిక్షం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన సేవా కేంద్రాలను సత్వరమే నెలకొల్పాలి

-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి




**ప్రభాతవార్త సూర్యాపేట:** పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశం వివిధ వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా కృషి చేయాలని ౹ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి కలెక్టర్లకు సూచించారు. మహాలక్ష్మి, గృహాజ్యోతి పథకాల ద్వారా అర్హత కలిగిన వారందరు ప్రయోజనం పొందేలా అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ వార్డు ఆఫీసులలో సత్వరమే ప్రజాపాలన సేవా కేంద్రాలను నెలకొల్పాలని ఆదేశించారు. రాష్ట్ర డీజీపీ రవి గుప్తాతో కలిసి శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో సిఎస్ సమీక్ష నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తులు చేసుకోలేకపోయిన అర్హులైన వారితో పాటు, దరఖాస్తులలో సరైన వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రజాపాలన సేవా కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికను ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్తగా ఏర్పాటైన పలు మండలాలలో ఎంపిడిఓ కార్యాలయాలు లేనందున, అలాంటి చోట తహసిల్దార్ ఆఫీసులలో ప్రజాపాలన సేవా కేంద్రాలను అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కేంద్రాలు శాశ్వత ప్రాతిపదికన పనిచేసే అవకాశాలు ఉన్నందున, ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన కంప్యూటర్ ఏర్పాటు చేస్తూ, డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియమించాలని అన్నారు.

## టెన్త్, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

ప్రస్తుతం కొనసాగుతున్న ఇంటర్మీడియట్‌తో పాటు, త్వరలో ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఏ చిన్న తప్పిదాలు, అవాంఛనీయ ఘటనలకు సైతం తావులేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు, ట్రైన్ ఎస్పీ రాజేష్ మీనా, జడ్పీ సీఈవో అప్పారావు, డిఎస్పి రవికుమార్, డీఐఈఓ శంకరయ్య, డిపిఓ సురేష్‌కుమార్, డీటీడీఓ శంకరయ్య, మున్సిల్ కమీషనర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# బార్లను తలపిస్తున్న వైన్స్‌లు

**కోదాడ రూరల్,ప్రభాతవార్త: ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న మద్యం విక్రయాలు వైన్స్ నిర్వాహకుల పట్ల కాసుల పంటగా మారింది. ప్రభుత్వం నిర్వహించిన మద్యం దుకాణాల వేలంలో కోట్లాది రూపాయలతో టెండర్లను దక్కించుకొని నిబంధనల ప్రకారం దుకాణాలను నిర్వహిస్తామని ప్రమాణ పత్రాలను సమర్పించి దుకాణాల కేటాయింపు అనంతరం నిబంధనలకు తూట్లు పొడుస్తూ అధికారులను లోబరుచుకొని అక్రమంగా కోట్లాది రూపాయల వ్యాపారాన్ని వైన్స్ నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అధికారులు ఎవరూ నిబంధనల అతిక్రమనను అడ్డుకోకపోవడం శోఛనీయం కోదాడ మున్సిపల్ పరిధిలో ll వైన్స్ దుకాణాలు మూడు బార్ అండ్ రెస్టారెంట్లు రెండు ఎలైట్ బార్లు ఉన్నాయి.**

> నిబంధనలను అతిక్రమించి నిర్వహిస్తున్న వైన్స్ యజమానులు
>
> చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు



రెండు ఎలైట్ బార్లలో ఒకటి ఒక బార్ అండ్ రెస్టారెంట్ మూతపడగా మిగిలినవి నిర్వహించబడుతున్నాయి. ఇటీవల నూతనంగా డిసెంబర్ 1న 11 వైన్స్‌లు నూతన యాజమాన్యాలతో ప్రారంభించబడ్డాయి. అన్ని వైన్నుల యజమానులు నిబంధనను తుంగలో తొక్కి వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. సాధారణంగా బార్ అండ్ రెస్టారెంట్‌లలో మాత్రమే వినియోగదారులకు మద్యం అందించడంతో పాటు కూర్చునే సదుపాయాన్ని తినుబండారాలను అందించే అకవాశం ఉంటుంది వైన్స్‌లలో వినియోగదారులకు మందును విక్రయించాలి తప్ప క ా ం ు ్చ నే సదుపాయం కానీ, ఆహార పదార్థాలను అందించడం కానీ చేయంకూడదనేది ప్రధాన నిబంధన, వైన్స్లఓ మద్యం కొనుగోలు చేసిన వ్యక్తులు అక్కడే నిలబడి మందు సేవించి వెళ్లిపోవాలి తప్ప కూర్చోవడానికి వీలు లేదు అన్నది ఆ నిబంధన సూచిస్తుంది. కానీ పట్టణంలోని కోదాడ హుజూర్‌నగర్ జాతీయ రహదారిపై, పట్టణంలోని ప్రధాన రహదారిపై ఏర్పాటు కాబడిన వైన్ యజమానులు తమ వైన్స్‌ల వద్ద పర్మిట్ రూముల పేరుతో భారీ షెడ్‌లను నిర్మాణం చేసి రెస్టారెంట్లలో కంటే ఎక్కువగా టేబుళ్లను, కుర్చీలను ఏర్పాటు చేసి ఆహార పదార్థాలను సైతం విక్రయిస్తున్నారు. పట్టణంలో వైన్స్ ఉంటే ప్రత్యేక షెడ్లను నిర్మించే అవకాశం ఉందని, ఇటీవల నూతనంగా ప్రారంభించబడిన వైన్సులు పట్టన శివారులోకి తరలిపోయాయి. హుజూర్నగర్ రోడ్డు గుడిబండ రోడ్లలో ప్రత్యేకంగా సిట్టింగ్ కోసమే భారీ షెడ్‌లను నిర్మించి మద్యం దుకాణాలను ప్రారంభించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేసే అధికారులకు జాతీయ రహదారి వెంబడి భారీ షెడ్లను నిర్మించి మద్యాన్ని అందజేస్తున్న దుకాణదారులను ఎందుకు వదిలివేస్తున్నారో అర్థం కావడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా మద్యం దుకాణాలపై నియంత్రణ చేయాల్సిన ఎక్సైజ్ అధికారులకు ఈ షెడ్లు, సెట్టింగులు సదుపాయాలు కనపడడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. హుజూర్నగర్ రోడ్‌లో ఏర్పాటు చేయబడిన ఒక దుకాణం దేవాలయానికి వైద్యశాలకు దగ్గరగా ఉన్నప్పటికీ సదరు దుకాణాల ఏర్పాటుకు ఎలా అనుమతులు వచ్చాయో అధికారులకు మాత్రమే తెలియాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ అక్రమ మద్యం దుకాణాల నిర్వహణను అధికారులు ఎలా నియంత్రిస్తారో వేచి చూడాలి. కొసమెరుపు.. పలు విభాగాల అధికారులకు నెలవారీగా మామూళ్లను అందజేస్తూ తమ వ్యాపారాలను ఈ రకంగా నిర్వహించుకుంటున్నామని పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక మద్యం దుకాణ యజమాని తెలిపారు.

## సూర్యాపేట వార్త

# విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం: ఎమ్మెల్యే మందుల సామెల్



**నాగారం ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ఆనంద్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొని మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నియోజకవర్గంలో చేసిన అరాచకాలను తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందించిన ఓటు హక్కు ఆయుధాన్ని తూటాల్లాగా వాడి కూల్చివేశారని అన్నారు. నియోజకవర్గంలో ఉన్నత విద్య అందుబాటులో ఉండే విధంగా తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మోత్కూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంజూరు చేయించినట్లు తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయులది ఉన్నతమైన స్థానమని కొనియాడారు. ప్రతి సంవత్సరం దాదాపు 50 మంది పిల్లలను స్కూల్‌లో చేర్పించడం నా దినచర్యలు భాగమని అన్నారు. 11 వేల టీచర్ ఉద్యోగాలతో మెగా డిఎస్సీ వేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. అవకాశం వస్తే రుద్రమ చెరువుని రిజర్వాయర్‌గా మారుస్తామని అన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై కొట్లాడి పరిష్కరించేందుకు అవకాశం కల్పించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు ఇటికాల రవీందర్, ఎంపీడీవో శోభారాణి, ఎంఈఓ బాలు నాయక్, ఎస్సీ, ఎస్టీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షం, ఎంఈఎఫ్ రాష్ట్ర సెక్రటరీ జానకి రాములు, టిఆర్టియు జిల్లా అధ్యక్షులు రామ్మోహన్, బీటిహెప్ జిల్లా అధ్యక్షులు కనకసేన కడారి సతీష్, వివిధ మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంఈవోలు, అన్ని శాఖల అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో సమాచార హక్కు బోర్డులు సత్వరమే అన్ని శాఖల్లో ఏర్పాటు చేయాలి

-జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

**ప్రభాతవార్త సూర్యాపేట:** జిల్లాలో సమాచార హక్కు బోర్డులు సత్వరమే అన్ని శాఖల్లో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ అలాగే జిల్లా కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం-2005 శాశ్వత బోర్డులను మూడు రోజుల్లో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులను ఒక ప్రకటనలో సూచించారు.

# గృహజ్యోతి పథకానికి అర్హులైన వినియోగదారులందరూ సద్వినియోగం

## -మిర్యాలగూడ ఏడిఈ కోడిరెక్క రవికుమార్



*మిర్యాలగూడ, మార్చి 1 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకంలో భాగంగా శుక్రవారం విద్యుత్ ఉద్యోగులు 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ సబ్ డివిజన్ ఎడిఈలు కోడిరెక్క రవికుమార్, రవీందర్‌రెడ్డిలు మాట్లాడుతూ గృహజ్యోతి పథకం అమలుకాని వారు తమ ప్రజాపాలన దరఖాస్తులో పొందుపరిచిన రేషన్‌కార్డు, అదార్‌కార్డు వివరాలతో ఎంపిడిఓ కార్యాలయం, మున్సిపాలిటి కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు. అనంతరం విద్యుత్ కార్యాలయంలో ఈఆర్‌ఓ ఆఫీస్‌లో కరెంట్ బిల్లుతో పాటు అన్లైన్ రసీదు జతపర్చి గృహజ్యోతి పథకం లబ్ధిదారులుగా నమోదు కావాలని కోరారు. అర్హులైన వినియోగదారులందరూ సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, ఎఇలు వెంకటేశ్వర్లు, అమర్‌సింగ్‌నాయక్, వెంకట్‌రెడ్డి, లైన్‌ఇన్స్‌పెక్టర్లు మారం శ్రీనివాస్, సోమాచారి, మురళిమోహన్, సైదా, సురేందర్‌రెడ్డి, కిరణ్, హేమంత్, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, శౌరి, ఇంద్రకుమార్, గోదాల జానకిరాంరెడ్డి, భీమమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

# ఎడమకాలువకు నీళ్లు విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలి

## -మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి




*మిర్యాలగూడ, మార్చి 1 ప్రభాతవార్త*

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతులు కార్మికులు సామాన్య ప్రజలు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, అధికారపాలక పక్షాలు ప్రతిపక్షాల పార్టీలు వాటి సమస్యల పరిష్కారం కోసం దృష్టి పెట్టకుండా ప్రాజెక్టుల చుట్టూ తిరుగుతున్నాయని విమర్శించారు. వర్షాలు లేని కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, దాని ఫలితంగా పంట పొలాలు నీళ్లు లేక ఎండిపోతున్నప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీళ్లు లేకపోయినప్పటికీ కుడికాలువకు మూడు టిఎంసిలు నీటిని విడుదల చేయడం సరైంది కాదన్నారు. ఎడమకాలువ కాలువకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని,తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు గ్రామాల్లో పర్యటించాలని, పంటల భీమా అమలు కాకపోవడం, నష్టపరిహారం ఇవ్వకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా పంట పొలాలకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, పాండు, తిరువతి రామ్మూర్తి, సత్యనారాయణరావు, వినోద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత సంఘాల అధ్వర్యంలో ధర్నా



*మిర్యాలగూడ, మార్చి 1 ప్రభాతవార్త*

మిర్యాలగూడ రివర్ హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్లు చేస్తున్న అక్రమాలపై చర్యలు తీసుకొని అసుపత్రి లైసెన్స్ రద్దు చేయాలని దళిత సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని రైతుబజార్ ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట దళిత సంఘాల అధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తప్పుడు వైద్యం గురించి ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టిన రవీందర్‌రెడ్డి, సైదిరెడ్డి, డాక్టర్ సంపత్‌కుమార్‌లపై ఎస్సి,ఎస్టి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రోగులకు అన్యాయం జరిగిందని అడిగితే అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్న హాస్పిటల్ యాజమాన్యంపై జిల్లా వైద్యాధికారులు, పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మచ్చ ఏడుకొండలు, తలకొప్పుల సైదులుమాదిగ, ముండ్లగిరి కాంతయ్య, కోడిరెక్క మల్లయ్య,తాళ్లపల్లి రవి, మొండికత్తి లింగయ్య, మదుపు శ్రీను, వస్కుల మట్టయ్య, పోతుగంటి కాశీ, నగేష్‌తో పాటు తిరుమలగిరి అశోక్, ఇస్లావత్ సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లింగ వివక్షతను నిర్మూలించాలి

## -మోత్కూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి జ్యోత్స్న


*గుండాల ప్రభాతవార్త:*

లింగ వివక్షతను నిర్మూలించి, ఆడపిల్లలను ఎదగనివ్వాలని ఐసిడిఎస్ మోత్కూర్ ప్రాజెక్టు అధికారిని జ్యోత్స్న తెలిపారు. ఆమె శనివారం మండలంలోని మరిపడగ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు లింగ వివక్షత, ఆడ పిల్లల చట్టాలపై అవగాహన, టోల్ ఫ్రీ నెంబర్లు, పిల్లలను దత్తత తీసుకోనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యాక్ పాషా బేగం, అంగన్వాడీ టీచర్లు కలమ్మ, స్వరూప, ఆశా వర్కర్ భాగ్య, తల్లులు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.



# నూతన బాధ్యతలు స్వీకరించిన జిల్లా రాష్ట్ర నాయకులకు సన్మానం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులను బీజేపీ జిల్లా, రాష్ట్ర కమిటీలో ప్రధాన పదవులు అప్పగించగా వారిని రాజాపేట మండల బీజేపీ, బీజేవైఎం శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. రాజాపేట అతిథి గృహంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని బీజేపీ, బీజేవైఎం మహిళా కార్యకర్తలు, నాయకులు, ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.




# నేడు హాజ్‌యాత్రికులకు శిక్షణ

*మిర్యాలగూడ, మార్చి 1 ప్రభాతవార్త*

పవిత్ర మక్కాహజ్ యాత్రకు వెళ్లే ముస్లీం సోదరులకు ఈనెల 2న ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు మిర్యాలగూడ పట్టణంలోని అరాఫత్ మస్జీద్(చిన్నమసీద్)లో తొలి విడత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ డివిజన్ హాజ్‌సొసైటి కార్యదర్శి అర్షద్‌ఖాన్, సభ్యులు ఇస్మాయిల్, వాజిద్, అలీమ్‌లు తెలిపారు. శిక్షణ తరగతులకు ప్రధాన వక్తగా జగిత్యాల జిల్లా కోరట్లకు చెందిన ప్రముఖ మౌలానా మజాహర్‌ఖాస్మి హాజరవుతున్నట్లు తెలిపారు. శిక్షణ తరగతులకు మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా యాత్రికులు విధిగా హాజరుకావాలన్నారు.

# మూడు ఉద్యోగాలకు ఎంపికైన మిర్యాలగూడ వాసి

*మిర్యాలగూడ, మార్చి 1 ప్రభాతవార్త*



విద్యలో అత్యంత ప్రతిభ చూపి ..పాఠశాల కళాశాలలోనే కాకుండ ..ఉద్యోగ ప్రవేశాలలో కూడా ప్రతిభ చూపి ఒకేసారి మూడు ఉద్యోగాలకు ఎంపికైంది. మిర్యా లగూడ పట్టణ ంలోని ఎన్ఎస్‌పి క్యాంపుకు చెందిన రిటైర్డ్ ఎంప్లాయి జాన్‌పాషా కుమార్తె రజియాసుల్తానా చిన్నతనం నుండే చదువులో అత్యంత ప్రతి భకనబ రుస్తూ వచ్చింది. కేజీబివి కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తూ రజియాసుల్తానా పోటీ పరీక్షలు రాసింది. కాగా ఇటీవల ప్రకటించిన టిజిటి,పిజిటి, జూనియర్ లెక్చరర్‌గా సోషల్ విభాగంలో ఎంపికైంది. ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

## ఎంపిడిఓ శేషగిరిశర్మ

*మిర్యాలగూడ రూరల్, మార్చి 1 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఈనెల 2న ఉదయం 10:30గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ తెలిపారు. శుక్రవారం స్థానికంగా అయన మాట్లాడుతూ ఈ సమావేశానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) హాజరుకానున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు శాఖ నివేదికలతో సకాలంలో హాజరుకావాలన్నారు. అయన వెంట కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్‌లున్నారు.

# పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

*నూతనకల్,1మార్చి,ప్రభాతవార్త:*

ఈ నెల 3 వ తారీఖున (ఆదివారం) నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో మండల వైద్యాధికారి కీసర అశ్రిత ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించి వారిని పోలియోబారినుండి కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ తారమ్మ, మాణిక్యమ్మ, జ్యోతి,మోరిగాల ఆనంద గౌడ్, సరిత,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



# చీదెళ్ల జాతర హుండీ లెక్కింపు

## ...కానుకల ఆదాయం రూ.2లక్షల 73 వేల,740

పెన్‌పహాడ్,1మార్చి,(ప్రభాతవార్త):
మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో గత నెల 24 నుండి 29 వరకు నిర్వహించిన శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర గురువారంతో ముగిసింది. కాగా శుక్రవారం భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను ఆలయ కమిటి చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.చీదెళ్ల హుండీలో రూ.1,40,710, తంగేళ్లగూడెం హుండీ కానుకలు రూ.27,140,రామన్నగూడెం హుండీ కానుకలు రూ. 10,930,చెట్ల ముకుందాపురం హుండీ కానుకలు రూ.27,140 ,రామన్నగూడెం హుండీ కానుకలు రూ.9,960 ఆదాయం లభించిందని , గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం హుండీ ఆదాయం పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర సందర్భంగా హుండీలో కానుకలు సమర్పించిన ప్రతి



ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జూలకంటి వెంకటరెడ్డి,మాజి సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఆలయ కమిటి సభ్యులు దేశగాని రాజీవ్ గాంధీ,జాల సైదులు, గొట్టిపర్తి గో పయ్య, కొండమీది పిచ్చయ్య, నాయకులు యడ్ల వెంకటరెడ్డి, గుర్రం అమృతారెడ్డి, గోపాల్‌రెడ్డి,వరికళ్ల శ్రీనివాస్,కీర్తి వెంకట్రావ్,చింతం రాంబాబు ,భక్తులు,త దితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మోతె,1మార్చి,(ప్రభాతవార్త):
మండల పరిధిలోని నరసింహాపురం బ్రిడ్జి వద్ద పాలేరు వాగులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకున్నట్లు స్థానిక ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపారు.ఎవరైనా పాలేరు వాగులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్లు విడుదల చేయాలంటూ రైతుల రాస్తారోకో

ఆత్మకూరు ఎస్,1మార్చి,(ప్రభాతవార్త):
ఎస్సా రెస్పీ కాలువ ద్వారా నీళ్ల విడుదల చేయకపోవడంతో చెరువులు,కుంటలు ఎండిపోయి భూగర్భ జలాలు తగ్గి బోర్లనుండి నీళ్ల రాక పంట పొలాలు ఎండిపోతున్నాయని కోటపాడు గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం రోడ్డుపై ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలువ ద్వారా కాళేశ్వరం నీళ్లతో చెరువులు,కుంటలు నింపడం ద్వారా రెండు కార్లకు సమృద్ధిగా నీరు ఉండటంతో వరి సాగు చేసి అధిక దిగుబడి పొందామన్నారు.ఈ సంవత్సరం కూడా కాలువల ద్వారా నీరు వస్తాయని మొత్తం వరి సాగు చేశామని,ఎస్సా రెస్పీ కాలువ ద్వారా నీరు రాకపోవడంతో నాలుగు ఎకరాలు సాగు చేస్తే రెండు ఎకరాలకు మాత్రమే నీరు సరిపోతుందని ఆంధోళన వ్యక్తం చేశారు. వేల రూపాయలను ఖర్చు చేసి బీడు భూమలను వరి సాగుకోసం చదును చేశామని,ఎస్సా రెస్పీ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో మండల,జిల్లా వ్యాప్తంగా ధర్నాలు,రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కూడలి,తుమ్మల



పెంపహాడు రోడ్డుపై సుమారు రెండు గంటల పాటు ఆందోళన చేశారు.కిలో మీటరు మేర వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.అనంతరం కలెక్టరేట్ ముట్టడికి రైతులు ట్రాక్టర్‌లపై సూర్యాపేటకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో కొచ్చర్ల ముత్యాలు, జూకుంట్ల వీరయ్య, కాకి మోహన్‌రెడ్డి,వాసు వెంకన్న, గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు

మోతె,1మార్చి,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో సీతారామస్వామి దేవాలయంలో నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ శేషిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం ఉదయం స్వామివారికి అభిషేకాలు, అలంకారం,స్వామివారి దివ్యమంగళ దర్శనం,ఆదివారం గణపతి పూజ,పుణ్యహవాచనం,మండపారాధన, అగ్నిమథనం ,మూలమంత్ర వహనం,సాయంత్రం స్వామివారి కళ్యాణ మహోత్సవం,సోమవారం బోనాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

## విద్యుత్ షాక్‌తో ప్రమాదానికి గురైన కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజాపేట ప్రభాతవార్త):
రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో విద్యుత్ షాక్తక గాయపడిన మహిళను, ఆ కుటుంబాన్ని శుక్రవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. ఒకే ఇంట్లో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయలపలుకావడం చాలా బాధాకరమన్నారు. ముందుగా ఇంటిపై ఉన్న విద్యుత్ తీగలు పరిశీలించారు. ప్రమాద స్థితిలో ఉన్న విద్యుత్ తీగల లైన్‌ని మార్చివేయాలని అధికారులకు తెలిపారు. ప్రజలకి ఇబ్బందిగా ఉన్న బసంతపూర్, రఘునాథపూర్ విద్యుత్ లైన్ మార్చాలని విద్యుత్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అంగన్వాడీ భవనాన్ని ఆయన పరిశీలించి మాట్లాడుతూ.. రఘునాథపూర్ గ్రామంలో అంగన్వాడీ భవనం స్లాబ్



పెచ్చులుడి పడుతూ ఉండడం చూసి నూతన భవనాన్ని నిర్మాణం కొరకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం అంగనీవ్వాడీలోని ఆహార పదార్థాలను పరిశీలించారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

మోతె,1మార్చి,(ప్రభాతవార్త):
మండల కేంద్రంలోని అండర్ పాస్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన రేపాల గ్రామానికి చెందిన సోమపొంగు లక్ష్మి(46) గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపారు.దీంతో బస్సు ఆటో ప్రమాదంలో మృతుల సంఖ్య 6కు చేరింది.

## దూది వెంకటపురంలో కురుమ సంఘ భవనం ప్రారంభం

రాజాపేట ప్రభాతవార్త):



రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో శుక్రవారం కురుమ సంఘ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కురుమ సభ్యులు, పెద్దలు, నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## ఎస్ఎస్‌సి విద్యార్థుల ప్రీ ఫైనల్ సందడి

గూడూరు, మార్చి 1, (ప్రభాతవార్త
ఈనెల 18 నుండి ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలు జరగనున్న నేపథ్యంలో మండలంలోని అన్ని యాజమాన్యాలకు చెందిన పాఠశాలల్లో ఎస్ఎస్‌సి విద్యార్థుల ప్రీఫైనల్ పరీక్షల సందడి నెలకొంది. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మండలంలోని ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం నుండి ఎస్ఎస్‌సి ప్రీఫైనల్ పరీక్షలను ప్రారంభించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి ఈసంవత్సరం ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలకు హాజరు కానున్న మొత్తం 494 మంది విద్యార్థులు శుక్రవారం నుండి ప్రీఫైనల్ పరీక్షలు రాస్తున్నారు. ఇందులో 226 మంది బాలికలు ఉన్నారు. మధ్యాహ్నం 1.45 గంటల నుండి 4.45 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. అధికారుల ఆదేశాల మేరకు గత సంవత్సరం ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలకు ఉపయోగించకుండా ఉన్న ప్రశ్నాపత్రాల సెట్‌ను ప్రీఫైనల్ పరీక్షలకు వాడుతున్నట్లు హెచ్ఎంలు తెలిపారు.



# అమరుల ఎంఆర్‌పిఎస్ సంస్మరణ కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త):
తెలంగాణ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ కోసం ఏబీసీడీ విభజించాలని మాదిగ జాతి కోసం అమరులు అయిన మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజాపేట మండలంలోని మాదిగ అమరవీరులను రాజాపేట మండల అధ్యక్షుడు దుబ్బాసి శీను ఆధ్వర్యంలో స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సోమవారం గ్రామ మాజీ సర్పంచు పెరుమల్ల కిషన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక నాగరాజు, జిల్లా నాయకులు కలకుంట రమేష్, మండల ఉపాధ్యక్షులు మోతుకుపల్లి స్వామి, ఎమ్మార్పీఎస్ నరసాపురం గ్రామ అధ్యక్షులు, దుబ్బాసి ప్రవీణ్, రాజు, గణేష్, అమరేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు సిఐగా బాధ్యతలు చేపట్టిన బాబురావు

గూడూరు, మార్చి 1, (ప్రభాతవార్త
గూడూరు నూతన సిఐగా కోట బాబురావు శుక్రవారం సాయంత్రం విధుల్లో చేరారు. మొన్నటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన సిఐ రాజునాయక్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో బదిలీపై వచ్చిన బాబురావు సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు.

# మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేత

**ఆలేరు, మార్చి01, ప్రభాతవార్త :**

ఆలేరు పట్టణ మున్సిపాలిటీలో దీర్ఘకాలికంగా నెలకొన్న పారిశుద్ధ్య పనులు, వీధి దీపాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం బీజేపీ నాయకులు బందెల సుభాష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ లక్ష్మీకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మున్సిపాలిటీలోని 12 వార్డులలో మురికి కాలువలు చెత్తకుప్పలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ దోమలకు నిలయంగా మారి ప్రజలు అంటు రోగాల భారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని మున్సిపాలిటీలో భాగమైన సాయిగూడెం బహదూర్పేటతో పాటు అన్ని వార్డులలో కనీస రోజుల వారీగా మురుగు కాలువలను శుభ్రపరచకుండా పేరుకుపోయిన చెత్త నిలువలను తొలగించకుండా పారిశుద్ధ్య నివారణ చర్యలైన ఫాగింగ్ బ్లీచింగ్ చల్లకుండా మున్సిపాలిటీ వారు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. నేటికి పట్టణంలోని పూర్తి స్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీగాని డంపింగ్‌యార్డ్ గాని లేకపోవడంతో పట్టణం మురికి దిబ్బగా మారిందని, అంతేకాకుండా ప్రధార రహదారి వెంట



ఫ్లైఓవర్‌పైన కొన్ని వార్డులలో చీకటి వేళలో వీధి దీపాలు వెలగకుండా అందకారం అలుముకుని ప్రజలు ప్రమాదాల భారిన పడుతున్నారని, కొన్నిచోట్ల నిరంతరం లైట్లు వెలుగుతూ విద్యుత్ బిల్లు ప్రజాధనం వృదా అవడమే కాకుండా లైట్ల మన్నిక కూడా పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యలగందుల రమేష్, సుంకరి సృజన్, వడ్డెమన్ నరేందర్, కళ్ళెం రాజాలు, తదితరులు పాల్గొన్నారు.

# బహదూర్‌పేటలో నూతన దుర్గమ్మ గుడి భూమి పూజ

**ఆలేరు, మార్చి01, ప్రభాతవార్త :**

ఆలేరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బహదూర్‌పేటలో నూతన దుర్గమ్మ గుడి నిర్మాణం కోసం గురువారం రోజున దుర్గమ్మ గుడి నిర్మాణ కమిటీ ఆద్వర్యంలో భూమి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఆలేరుమున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కొరుటూరి బాల నరసయ్య దుర్గమ్మ గుడికి స్థలం కేటాయించిన సందర్భంగా కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ వారి కుటుంబాన్ని ఘనంగా అబినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రాయపురం నరసింహులు, కుండే సంపత్, దొంతుల ఎల్లేష్, వట్టిపల్లి శ్రీనివాస్, మొగలి మల్లయ్య, వస్పరి మల్లేశం, కుళ్ల సిద్దులు, వెంకటేష్, పల్లె మహేష్, వస్పరి స్వామి, బాలయ్య, కోరుటూరి బాలరాజు, అంకిరెడ్డి కృష్ణ,



సంగి నాగరాజు, బీదని కొమ్మురయ్య, శ్రీశైలం, పల్లె రమేష్, సతీష్, శేఖర్, గంధమాల యాదగిరి, జహంగీర్, సుధాకర్, పవన్, మల్లేష్, గ్రామపెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చెయ్యాలి: సీపీఎం

**మోత్కూర్ ప్రభాతవార్త:**

గత ప్రభుత్వం తెచ్చిన జీఓ నెంబర్ 51 ద్వారా, పంచాయతీ కార్మికులకు గుదిబండగా మారిన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రస్తుత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూర్ మండల పాలడుగు గ్రామంలో పారిశుధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తున్న ప్రభుత్వం, గ్రామపంచాయతీ కార్మికులకు సమస్యగా మారిన మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు, ప్రభుత్వ జీఓ ప్రకారం, ప్రతి నెల వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారి సమస్యలు పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కారోబార్ మర్రిపల్లి కృష్ణ, పంప్ ఆపరేటర్, కొంపల్లి మురళి, పారిశుధ్య



కార్మికులు, కొంపల్లి సోమయ్య, కొంపల్లి రాజేశ్వరి, కొంపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఛలో మేడిగడ్డకు తరలిన బీఆర్ఎస్ నేతలు

**మోత్కూర్ ప్రభాతవార్త:**



ఛలో మేడిగడ్డ కార్యక్రమంలో మోత్కూర్ మండలం నుండి మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు కొండ సోంమల్లు, మాజీ ఎంపీటీసీలు జంగా శ్రీను, పానుగుల విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

**మోత్కూర్ ప్రభాతవార్త:**

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురం గ్రామంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవాన్ని శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



గణపతి పూజ, పుణ్యావాహచనం, రక్షాబంధనం, హోమము నిర్వహించి అనంతరం ఆంజనేయ స్వామికి పంచామృతాలతో అభిషేకం చేసి సింధూర పూజ, వేద ఆశీర్వచనం నిర్వహించారు. పూజా కార్యక్రమాలు మోత్కూర్ ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో సందీప్ శర్మ, మణి శర్మలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అనంతరాంరెడ్డి, కృష్ణారెడ్డి, పద్మమ్మ, ఉపేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, మదు, యశ్వంతా చారి, రమేష్, కనకయ్య, శ్రీధర్ రెడ్డి, లింగయ్య, రాములు, మధుసూదన్ రెడ్డి, గోపిరెడ్డి, రాంరెడ్డి, మధనాచారి, రాజశేఖర్‌రెడ్డి, మధు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# ఆలేరులో కేటీఆర్‌కు ఘనస్వాగతం

**ఆలేరు, మార్చి01, ప్రభాతవార్త :**



తెలంగాణ భవన్ నుండి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నేతృత్వంలో ఛలో మేడిగడ్డకు బయలుదేరిన బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డిలకు ఆలేరు జాతీయ రహదారిపై శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుధాగాని హరిశంకర్‌గౌడ్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మదర్‌డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకార్‌రెడ్డి, జడ్పీటీసీలు పల్లా వెంకట్‌రెడ్డి, తోటకూర అనురాధ బీరయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, ఆలేరు సింగిల్ విండో చైర్మన్ మొగలగాని మల్లేషం, కౌన్సిలర్‌లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సింగిల్‌విండో చైర్మన్‌లు, బీఆర్ఎస్ పార్టీ వివిధ మండలాల, పట్టణ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు, సింగిల్‌విండో డైరెక్టర్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పరాఘ్త నాయకులు, యువజన విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలి

**ఆలేరు, మార్చి01, ప్రభాతవార్త :**

వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణ కేంద్రంలో 7వ వార్డు మెయిన్ రోడ్డు ఆవరణంలో మిషన్ భగీరథ వైపు లైన్లను మిషన్ భగీరథ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కృష్ణ, ,గోదావరి జలాలను మిషన్ భగీరథ ద్వారా తెలంగాణలోని ప్రతి ఇంటికి అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. మిషన్ భగీరథ పథకానికి అనేక అవార్డులు దక్కాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా త్రాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్, పత్తి వెంకటేష్ దయ్యాల సంపత్, మిషన్ భగీరథ సిబ్బంది, వాటర్‌మెన్, దొంతుల కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఒకేసారి రెండు ఉద్యోగాలకు ఎంపికైన ఫణిగిరి యువతి

**నాగారం ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గురుకుల ఫలితాల్లో మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన బోడ సంధ్య ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైంది. 2023 ఆగస్టులో ఆమె పీజీటీ, జేఎల్(జూనియర్ లెక్చరర్) గురుకుల పరీక్ష రాసింది. కాగా ఈమె గురుకుల బోర్డు ప్రకటించిన ఫలితాల్లో పీజీటీ, జేఎల్(గణితం) విభాగంలో ఉద్యోగాలకు ఎంపికై ప్రభుత్వం ఉద్యోగం సాధించింది. ఒకేసారి రెండు ఉద్యోగాలు సాధించిన బోడ సంధ్యకు ఆమె తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.



# విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి వార్షికోత్సవాలు దోహదపడతాయి

తుర్కపల్లి ప్రభాతవార్త:

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి వార్షికోత్సవాలు దోహదపడతాయని మండల ఎంఈఓ జంగిటి కృష్ణ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు దేవేంద్ర అధ్యక్షతన వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఉన్న అంతర్గత కలలను బహిర్గతం చేయడానికి వార్షికోత్సవాలు ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థుల్లో కొన్ని బాగోద్వేగాలు ఉంటాయని, ఇవి సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల ద్వారా సంతృప్తి పడతాయని అన్నారు. చదువులతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో జరగాలని అన్నారు. దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు, తల్లిదండ్రులకు బలమైన బంధం ఏర్పడుతుందని, తద్వారా పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. సమాజానికి బడికి సత్సంబంధాలు ఏర్పడతాయయని అన్నారు. పాఠశాలలో జరిగే కార్యక్రమాలపై తల్లిదండ్రులకు అవగాహన కలుగుతుందని అన్నారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో వార్షికోత్సవాలు నిర్వహించడం హర్షనీయమని అన్నారు. అనంతరం ముఖ్యఅతిథులను, వార్షికోత్సవానికి సహకరించిన దాతలను, పాఠశాల ఉపాధ్యాయులు పూలమాలవేసి శాలువాతో ఘనంగా




సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, వార్షికోత్సవానికి సహకరించిన దాతలు గుండెబోయిన బాలమల్లు, డాక్టర్ బాలయ్య, తునికి లక్ష్మయ్య, తోటకూరి కనకరాజు, మల్లెబోయిన కనకరాజు, బింగి వేమన, తోట కిరణ్, ఎండి.జహంగీర్, సాయి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మాలతి, రవీందర్, మంజుశ్రీ, సత్యం, ప్రధానోపాధ్యాయులు వీణ, మర్రెడ్డి, మంజుల, దుగ్యాల వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు వీణా దేవి, నరేందర్ రెడ్డి, శ్రీశైలం, సిఆర్‌పిలు భాస్కర్, చందర్, వీరస్వామి, మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల త్యాగం మరువలేనిది

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో మాదిగ జాతి ఎస్సీ వర్గీకరణ(ఏబీసీడీ) విభజించాలని, మాదిగ జాతి కోసం అమరులు అయినటువంటి మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు మందుల పరశురాములు ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా మాజీ కుంట్ల గణేష్, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు వస్తుపుల స్వామి మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం మీ మరణం మీ త్యాగం మాదిగ జాతి ఎన్నటికి మరువలేము అని, ఎస్సీ వర్గీకరణ సాధించి మీకు అంకితం చేస్తామని, మీ త్యాగం వృధా కాదని, రేపటి తరానికి సైనికులుగా పనిచేస్తామని వారికి జోహార్లతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పంది రవీంరదన; మహిళా మండల అధ్యక్షురాలు పోలేపాక సుశీల, ముస్త్రాలపల్లి కృష్ణ, మందుల కిష్టయ్య, కదిరే నవీన్, మాదిగపాండు తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి వినియోగదారులకు జీరో బిల్లులను అందించిన విద్యుత్ అధికారులు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా 200 యూనిట్ల లోపు ఉన్న లబ్ధిదారులకు ఉచిత కరెంటు అమలులో(గృహజ్యోతి) భాగంగా జీరో కరెంట్ బిల్ రశీదును ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో జీరో బిల్ లబ్ధిదారులు ఉగ్గే నరేష్, బూడిది స్వామి, ఎద్దు అలివేలలకు మండల ఏఈ ప్రభాకర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గృహజ్యోతి జాబితాలో పేర్లు రాని వారు ఆందోళన చెందవద్దు అని, జాబితాలో పేర్లు రాని వారికి కూడా మార్గదర్శకాలు రేపు రావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, కోరే మల్లేశం, లైన్‌మెన్ గొడిశాల వెంకన్న, జూనియర్ లైన్‌మెన్‌లు జన్నాయికోడె మురళి, తవిటి రాజు, వి.మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యకు వెళ్లిన రాజాపేట మండల గ్రామ భక్తులు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని వివిధ గ్రామాల యువ రామభక్తులు రెండవ విడతలో అయోధ్యకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అయోధ్యలో శ్రీ రాముని దర్శించుకుని ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఐదు శతాబ్దాలుగా ఏ తరానికి దక్కని అదృష్టం తమకు దక్కిందని, తమ జన్మ ధన్యం అయిందని అన్నారు. అయోధ్య రాముని దర్శనం ఇంత త్వరగా లభించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. అనంతరం కాశీలో విశ్వనాథుని దర్శనం పరిసర ప్రాంతాల్లోని ఇతర ప్రముఖ దేవాలయాలను వారు దర్శించుకునితిరిగి పయనమయ్యారు.



## ప్రతి ఒక్కరూ సైబర్ నేరల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -ఎస్ఎస్‌టిఎన్‌జిఓ జిల్లా కో ఆర్డినేటర్ నాగరాజు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని నమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్‌టిఎన్జీవో ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్థిక వ్యవహారాలను రిజర్వ్ బ్యాంకు గుర్తించిన సంస్థల ద్వారానే ఫిక్స్ డిపాజిట్లు పొదుపులు చేయాలని, అధిక వడ్డీలకు ఆశపడి అపరిచిత వ్యక్తులు పంపిన ఆన్లైన్ లింకులపై క్లిక్ చేయకూడదని, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌టిఎన్‌జిఓ కౌన్సిలర్ కరుణాకర్, ఉపాధ్యాయులు భారతి, ప్రసూన్న కుమారి, బుగ్గ రెడ్డి, అస్సనోదిన్, మల్లేష్, శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట మండలంలో రాత్రివేళ గ్రామస్తుల గస్తీలు

### -అభినందించి, ప్రోత్సహిస్తున్న ఎస్ఐ సుధాకర్ రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:



పరిసర మండలాల్లో, ఇతర జిల్లాల్లో దొంగతనాలు పిల్లల్ని ఎత్తుకుపోతున్నారనే విషయాలతో రాజాపేటట మండలంలో అన్ని గ్రామాలలో యువకులు, గ్రామస్తులు, వ్యాపారులు, అన్ని పార్టీల నాయకులు రాత్రి వేళలో గస్తీలు నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు, సలహాల మేరకు రాజాపేట ఎస్ఐ సుధాకర్ రెడ్డి ఇతర పోలీసు బృందం అర్ధరాత్రి వేళలలో గస్తీలు నిర్వహిస్తున్న వారికి సహకార అందిసూన ప్రోత్సహిస్తున్నారు. రాత్రి పది గంటల నుండి ఉదయం 4 గంటల వరకు గస్తీలు కొనసాగుతున్నాయి. అభినందనలు తెలియజేస్తూ మొబైల్ పోలీస్ బృందంతో పాటు ఎస్ఐ సుధాకర్ రెడ్డి కూడా రాత్రి వేళలో గస్తీలు నిర్వహిస్తున్న వారిని కలిసి తగు సూచనలు అందజేస్తూ దొంగతనాలకు ఇతర చట్ట వ్యతిరేక పనులకు అర్ధరాత్రి వేళలో చెక్ పెట్టేస్తున్నారు. ఎస్ఐ సుధాకర్ రెడ్డి పోలీసు బృందం గస్తీలు నిర్వహిస్తున్న వారిని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.




## నెలకు 300యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

### -పోస్ట్ ఆఫీస్‌లలో ప్రధాన మంత్రి కొత్త పథకం దేశ వ్యాప్తంగా సోలార్ రూఫ్ టాఫ్ పథకం అమలు

### -ఈస్ట్ సబ్‌డివిజన్ అధికారి గౌని సురేష్

తుంగతుర్తి, మార్చి 1 ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తపాలశాఖ సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్ అధికారి గౌని సురేష్ అన్నారు. సూర్యాపేట జిల్లా పరిధిలో గల ప్రతి గ్రామ పోస్టు ఆఫీసుల యందు 300యూనిట్ల ఉచిత విద్యుత్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్ బిజిలీ యోజన పథకం రిజిస్ట్రేషన్లను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ పథకంకు 1.80లక్షలు కాగా ఇందులో రూ.78వేలు సిబ్సడీ ఉంటుందని చెప్పారు. ఆసక్తి గల వినియోగదారులు పోస్టల్ సిబ్బందికి వివరాలు అందిస్తే వారు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని వివరించారు. ఆన్‌లైన్‌లో నమోదు అయ్యాక సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తారని ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నూతన తహసీల్దార్‌ను సన్మానించిన డీజెఎఫ్ జర్నలిస్టులు

తుంగతుర్తి, మార్చి 1 ప్రభాతవార్త:



మండల నూతన తహసీల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన చామల రమణారెడ్డిని డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ (డీజెఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టులు శుక్రవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం నాయకులు ఓరుగంటి శ్రీనివాస్, కొండగడుపుల ఎల్లయ్య, ఇరుగు సైదులు, ఆకారపు ఎల్లయ య్య, గుండగాని రాము, దస_్తగిరి, తడకమళ్ల రవికుమార్, బొమ్మరబోయిన శ్రీనివాస్, తడకమళ్ల సురేష్, కొండగడుపుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు ఘననివాళి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



శుక్రవారం పోచంపల్లి మండలంలో ఎంఆర్‌పీఎస్ మండల కన్వీనర్ పాముకుంట బసవయ్య ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం జరుపుకోవడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎమార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ పాల్గొని, మాట్లాడుతూ.. జాతి అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జాతి ఉద్యమ యుద్ధంలో అసువులు బాసిన మాదిగ అమర వీరులకు ప్రతి సంవత్సరం మార్చి 1న మాదిగ అమరవీరుల దినోత్సవం జరుపుకోవాలని, వారి ఆశయాల కోసం పోరాటాలు చేయాలని, జాతి అభివృద్ధి చెందెంతవరకు రాజకీయల అతీతంగా పోరాటం చేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోతగల దానయ్య, కుక్క స్వామి, కొమ్ము లక్ష్మణ్, ఎడ్ల లింగస్వామి, పెద్దల అశోక్, పెద్దల నాగరాజు, సిరిపంగ మహేష్, కాసుల నరసింహా గౌడ్, వెంకటేష్, ఏర్పుల రమేష్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

*తిరుమలగిరి సాగర్, మార్చి 01, (ప్రభాతవార్త):*

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిరుమలగిరి సాగర్ మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన రూ. 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు గ్రామాల అభివృద్దే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శంకర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణానాయక్, ఉపాధ్యక్షులు లాలునాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, శౌరీనాయక్, హమ్లు నాయక్, నాగేందర్‌నాయక్, కొండల్, బీలునాయక్, బిక్కునాయక్, శివాజీ నాయక్, బిచ్యాలునాయక్, నిమ్మ నాయక్, సాంబయ్య, ముని, సైదారావు, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.






# ఇరిగేషన్ డీఈఈపై చర్యలు తీసుకోవాలంటూ జర్నలిస్టుల నిరసన

*తుంగతుర్తి, మార్చి 1 ప్రభాతవార్త:*

జర్నలిస్టులను దూషించి, వారిపై దాడులకు ప్రేరేపించిన ఇరిగేషన్ డీఈఈ పిచ్చయ్యపై చర్యలు తీసుకోవాలంటూ డీజేఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టులు అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీజేఎఫ్ నాయకులు ఒరుగంటి శ్రీనివాస్, ఎల్లయ్యలు మాట్లాడుతూ వర్ధమానుకోట శివారులోని పెద్దిన్ చెరువు నీటిని కాంట్రాక్టర్ చేపలు పట్టేందుకు వృధా చేస్తున్నాడని రైతులు ఫిర్యాదు చేయగా చెరువు పరిశీలనకు వచ్చిన ఇరిగేషన్ డీఈఈ పిచ్చయ్య విచారణ పూర్తికాకుండానే కాంట్రాక్టర్‌కు వత్తాసు పలుకుతున్నాడని తెలిపారు. ఈ విషయమై ప్రశ్నించినన విలేకర్లపై డీఈఈ దురుసుగా ప్రవర్తించి దూషించడం హేయమైన చర్యని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎండి మజీద్, ఇరుగు సైదులు, ఆకారపు ఎల్లయ్య, గుండగాని రాము, దసగిరి, తడకమళ్ల రవికుమార్, బొమ్మరబోయిన శ్రీనివాస్, తడకమళ్ల సురేష్, కొండగడుపుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# ఒకేసారి మూడు ఉద్యోగాలు సాధించిన హనుమ

*తిరుమలగిరి సాగర్, మార్చి 01, (ప్రభాతవార్త):*



తిరుమలగిరి సాగర్ మండలం శీతలతండా గ్రామ పంచాయతీకి చెందిన ఇస్లావత్ కపుర పెద్ద కుమారుడైన ఇస్లావత్ హనుమ ఒకేసారి మూడు ఉద్యోగాలు సాధించారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన హనుమ పెద్ద చదువులు చదివి తమ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు సంపాదించారు. జూనియర్ సీఎస్ఐఆర్ యుజీసీ నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షల్లో జేఆర్ఎఫ్ (జూనియర్ రిసెర్చ్ ఫ్లేవ్) ఎన్ఈటీ (నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్) సాధించి ఉస్మానియా యునివర్శిటీలోని ఆర్గానిక్ కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్‌లో పీహెచ్‌డీ రిసెర్చ్ స్కాలర్‌గా పరిశోధన చేస్తున్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసినటువంటి ఫలితాల్లో హ్యాట్రిక్ ఉద్యోగాలు సాధించారు. డిగ్రీ లెక్చరర్‌గా, జూనియర్ లెక్చరర్‌గా, పీజీటీ ఫిజికల్ సైన్స్‌గా ఎంపికయ్యారు. హనుమ మారుమూల గిరిజనతండాలో పుట్టి హ్యాట్రిక్ ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, తల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పోలియో నిర్మూలనకు తల్లిదండ్రులు సహకరించాలి

*తుంగతుర్తి, మార్చి 1 ప్రభాతవార్త:*

ఈనెల 3వ తేదీ వరకు ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించి పోలియో నిర్మూలనకు సహకరించాలని తుంగతుర్తి మండల కేంద్రంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చింతమల్ల నిర్మల్ కోరారు. పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం తుంగతుర్తి ఆరోగ్య కేంద్ర పరిధిలో 4రూట్‌లలో 36పోలియో చుక్కల కేంద్రాలలో 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లల సంఖ్య 4374 పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంచార జాతులు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రదేశాలు ఉండే పిల్లలకు మొబైల్ టీం ద్వారా చుక్కలు వేస్తారని అన్నారు. ఆదివారం పోలియో చుకకల కార్యక్రమం విజయవంతం చేయాలని డాక్టర్ నిర్మల్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెఈవో సముద్రాల సూరి, రవికుమార్, డీపీఎమ్‌వో సురేష్, ఎన్.సైదమ్మ, జానకమ్మ, నవీన్, వేణుగోపాల్, హెల్త్ అసిస్టెంట్ యాదగిరి, నరసింహచారి, సోమన్న, ఏఎన్ఎంలు రజిత, నాగలక్ష్మి, స్వాతి,, జయమ్మ, స్వర్ణలత, కమల, మౌనిక, ఉమా, భారతి, శైలజ, నాగమణి, స్వరూప, స్వప్న, రూప, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లులు

*కొండమల్లేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం విద్యుత్ అధికారులు జీరో విద్యుత్ బిల్లులను ఇచ్చారు. ఇంటింటికి వెళ్లి విద్యుత్ అధికారులు రీడింగ్ తీసి 200యూనిట్ల లోపు విద్యుత్‌ను వినియోగించిన కుటుంబాలకు జీరో బిల్లులు అందజేశారు. ఈ సందర్భంగా సబ్ ఇంజనీర్ పెద్దిశెట్టి వసంత్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం ద్వారా 200యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించిన కుటుంబాలకు ఈ జీరో బిల్లులు అందజేస్తున్నట్లు తెలిపారు. 200యూనిట్లు దాటితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం డబ్బులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. జీరో బిల్లులు వచ్చినటు వంటి వినియోగదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెఎల్ఎంలు నవీన్, హతీరాం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారం పెరుగుతుంది

*తుంగతుర్తి, మార్చి 1 ప్రభాతవార్త:*

మండలంలోని రావులపల్లి ఎక్స్ రోడ్డు తండాలో శుక్రవారం నాడు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ జరిగినట్లు కెవికె గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త అండ్ హెడ్ ఇంచార్జి డి.నరేష్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు, ఎరువులు, క్రిమిసంహారిక మందులు అధిక మోతాదులో వాడటం వలన ఖర్చు పెరిగి ఆదాయం తగ్గిపోతున్నదని అన్నారు. కావున రైతులు సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఖర్చు తగ్గి, నెల ఆరోగ్యం పెంపొందుతుందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయంతో పండించే పంటకు అధిక ధర కూడా వస్తుందని తెలియజేశారు. కెవికెలో ప్రకృతి వ్యవసాయంపై చేస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాల గురించి తెలియజేశారు. కెవికె శాస్త్రవేత్త ఎ.కిరణ్ మాట్లాడుతూ సహజ వ్యవసాయంలో పాటించవలసిన పద్ధతులు సేంద్రీయ జీవన ఎరువుల వాడకం లాభాలు గురించి వివరించారు. సమగ్ర సస్యరక్షణ పద్ధతుల వల్ల పర్యావరణానికి మేలు కలగడమే కాకుండా రైతులకు రసాయన ఎరువులు పురుగు మందులు వాడటంను చాలా వరకు తగ్గించుకోవచ్చునని తెలియజేశారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా ఖర్చు తగ్గించుకోవచ్చు, నెలసారం పెరుగుతుందన్నారు. పచ్చి రొట్ట ఎరువులు యొక్క ఉపయోగాల గురించి తెలియజేశారు. కెవికె శాస్త్రవేత్త సీహెచ్ నరేష్ మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతిలో కూరగాయల పెంపకం, వేసవిలో వేసు కోవాల్సిన పంటలు గురించి తెలిపారు. కెవికె శాస్త్రవేత్త డి. ఆదర్శ్ సమగ్ర సస్యరక్షణలో భాగంగా జిగురు అట్టలు, లింగాకర్షణ బుట్టలు, దీపపు ఎరలు గురించి తెలిపారు. వివిధ రకాల కషాయాల ద్రావణాల తయారీ విధానం, వాడకంను తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ప్రవంతి తుంగతుర్తి మండల ఉద్యాన అధికారిని మాట్లాడుతూ ఉద్యాన విభాగం సబ్సిడీ సంబంధించి, ఆయిల్ పామ్ సబ్సిడీ గురించి మామిడి తోటల్లో యజమాన్య పద్దతులను వివరించారు. సీహెచ్.శ్రీజన వ్యవసాయ విస్తరణ అధికారిని ప్రస్తుతం వరిలో తీసుకోవాల్సిన యజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డి.నరేష్, సీహెచ్.నరేష్, డి.ఆదర్శ్. ఎ.కిరణ్, తదితరులు పాల్గొన్నారు.




# శంకరయ్యకు ఘన సన్మానం

*పెద్దవూర, మార్చి 1 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆఫీసు సబార్డినేట్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన శంకరయ్యను శుక్రవారం తహసీల్దార్ ఎస్.సరోజపావని, డిప్యూటీ తహసీల్దార్ ఓ.శ్రీదేవి, ఆర్ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అశోక్, మౌనిక, రజనిబాబు, అనూష, జనార్ధన్, నాగమణి, రాజశేఖర్, శశికుమార్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



# ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తాం

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

## 75 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ



గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలన్నింటిని అమలు పరుస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం కింద రామగుండం నియోజక వర్గంలో 75 మంది లబ్ధిదారులకు మంజూరైన 76, 08,816 విలువజేసే చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి ఎక్కడ కూడా నెరవేర్చలేదని, కేవలం మోసపూరిత మాటలతోప్రజలను తప్పుదోవ పట్టించిందనని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పట్టం కట్టారని, కాంగ్రెస్ ఇప్పటి ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండింటిని అమలు చేసిందని, ఆరు గ్యారెంటీలలో మరో రెండు గ్యారెంటీలు 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ త్వరలో అమలు చేస్తుందని, మిగతా గ్యారెంటీలను కూడా తొందరలోనే నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, బిసి సెల్, ఎస్సీ సెల్, మైనారిటీ సెల్ అధ్యక్షులు, మహిళా విభాగం అధ్యక్షులు, యువజన విభాగం నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# 70 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

- రెండు ట్రాలీలు స్వాధీనం



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మండలంలోని పలు గ్రామాలలో చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుంచి తక్కువ ధరలకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుండగా, ఆ బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. దేవునిపల్లి గ్రామంలో రెండు ట్రాలీ వాహనాలలో రవాణాకు సిద్ధంగా ఉంచారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి పోలీసులు తనిఖీలు నిర్వహించగా, అట్టి 70 క్వింటాళ్ల బియ్యం వారణాసి సమ్మయ్యకు చెందినవిగా గుర్తించినట్లు తెలిపారు. బియ్యాన్ని స్వాధీన పరుచుకొని రెండు టాటా ట్రాలీలను పట్టుకొని తదుపరి విచారణకు సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. దాడుల్లో సుల్తానాబాద్ ఎస్ఐ వినీత, టాస్క్‌ఫోర్స్ అధికారులు పాల్గొన్నారు.

# సిఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నగర అభివృద్ధి టియుఎఫ్ఐడిసితోపాటు వివిధ పథకాల ద్వారా నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కృషి చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చిత్ర పటాలకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, పలువురు కార్పొరేటర్లు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రెండు నెలల వ్యవధిలోనే రామగుండం నియోజక వర్గానికి సుమారు 150 కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడం వెనుక స్థానిక ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, మంత్రి శ్రీధర్‌బాబు, ఇన్‌ఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం ఉన్నాయని అన్నారు. నగర పాలక సంస్థకు మంజూరైన నిధులతో పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జనగామ కవిత సరోజిని, బాలరాజ్‌కుమార్, ముస్తాఫా, మహ్మద్, నాయకులు పాతపల్లి ఎల్లయ్య, అడ్డాల రామస్వామి, సలీం, నీలం గణేష్, పొన్నం లక్ష్మణ్ గౌడ్, గణముక్కుల తిరుపతి తదితరులున్నారు.

# వేములవాడను అందరం సమష్టిగా ఉండి అభివృద్ధి చేసుకుందాం

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడను అందరం సమష్టిగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని 14 కుల సంఘ భవన నిర్మాణానికి ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. ఎమ్మెల్యేగా గెలిచి మొట్టమొదటి సారిగా కుల సంఘాల్లోకి వచ్చినందుకు ప్రభుత్వ విప్‌ను ఘనంగా సన్మానించారు. మహాలక్ష్మి వీధిలోని శాలి వాహన సంఘం, శ్రీ మహాలక్ష్మి ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పలు కుల సంఘ భవనాల నిర్మాణానికి నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు. గత ఎన్నికల్లో నా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి రుణ పడి ఉంటానని అన్నారు. మీరు నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రభుత్వ పెద్ద నాకు ప్రభుత్వ విప్‌గా అవకాశం కల్పించారని అన్నారు. నా ఎమ్మెల్యే పదవీని వేములవాడ నియోజక వర్గ ప్రజలకు అంకితం చేశానని అన్నారు. మనమందరం కలిసికట్టుగా ఉంటూ వేములవాడ పట్టణంతోపాటు నియోజక వర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్దామని అన్నారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ

ముస్తాబాద్, ప్రభాతవార్త:



ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో ఎంపీ బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధులు 12 లక్షల రూపాయలు మంజూరు చేయగా, ఎంపిటిసి సొల్ల లలిత ఆధ్వర్యంలో నూతనంగా సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ముఖ్య అతిథిగా జడ్పిటిసి గుండం నర్సయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, బిజెపి మండల అధ్యక్షులు మెరుగు అంజా గౌడ్, మాజీ సర్పంచ్ బద్ధి కళ్యాణి బాను హాజరై పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం, గౌడ సంఘం అధ్యక్షులు దమ్మా సత్యం రెడ్డి, పొట్టి నర్స గౌడ్, మాజీ వార్డు మెంబర్స్, కో ఆప్షన్ కనమేని శ్రీనివాస్ రెడ్డి, 1వ వార్డు సభ్యురాలు జక్కుల లావణ్య నర్సింహులు, బూత్ అధ్యక్షులు నక్కల రాజు, కసారపు రవి, నర్ర పోశిరెడ్డి, నాయకులు మల్లారెడ్డి, వేణు, క్రాంతి కుమార్, శంకరయ్య, పర్శ రాములు, గణేష్, నరేష్, శివ, శ్రీకాంత్, సంఘ సభ్యులున్నారు.

# అక్షయ క్లాత్ మార్ట్‌ను ప్రారంభించిన దయాకర్‌రెడ్డి



ఖమ్మం, మార్చి1, ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలోని కస్పాబజార్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ క్లాత్ మార్ట్‌ను రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి, క్యాంప్ కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి ప్రారం భించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వస్త్రాల అమ్మకాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఖమ్మం డిప్యూటి మేయర్ షేక్ పాతిమా జోహరా, కార్పొరేటర్ కమర్తపు మురళితో కలిసి మాట్లాడారు. ఆధునిక హంగులతో ఏరా ్పటైన ఈ క్లాత్ మార్ట్ అనతి కాలంలోనే విశేష జనాధరణ పొందాలని ఆక్షాంక్షించారు. కాలానికి అనుగుణంగా కొత్త డిజైన్లు ఉండాలని, ధరలు సామాన్యులకు కూడా అందుబాటులో ఉండాలని మార్ట్ నిర్వాహకులకు దయాకర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో క్లాత్ మార్ట్ నిర్వాహకులు ఉదయన్, సూర్య,చందు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఇంగ్లీష్ పరీక్షకు 5177 మంది హాజరు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ఇంటర్ పరీక్ష 3వ రోజు ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ పేపర్ 1 పరీక్ష జరుగగా, 5177 మంది పరీక్షకు హాజరు కాగా, 300 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తంగా జిల్లాలో 94.52శాతం హాజరయ్యారని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని ఆమె పేర్కొన్నారు.

# మార్చి 3న గురుకుల పాఠశాల 6, 7, 8వ తరగతి ప్రవేశ పరీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

మార్చి 3న మహాత్మ జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల 6, 7, 8వ తరగతుల నందు అడ్మిషన్ కోసం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని మహాత్మ జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల జిల్లా కన్వీనర్ చెరుకు సుస్మిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాక్ లాగ్ సీట్ల ప్రవేశం కోసం మార్చి 3న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, హాల్ టికెట్స్ వెబ్ సైట్ నుంచి విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు.

# వివాహ వార్షికోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ వెంకట స్వామి (కాకా) మనవడు, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తనయుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణ రోషిని వివాహ వార్షికోత్సవ వేడుకలను స్థానిక విఠల్‌నగర్‌లోని అమ్మ పరివార్ అనాథ పిల్లల ఆశ్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు మగ్గిడి దీపక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర పిసిసి నాయకులు గుమ్మడి కుమారస్వామి హాజరై కేక్ కట్ చేసి, పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. వంశీకృష్ణ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తాతకు తగ్గ మనవడిగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు పంజా శ్రీనివాస్, గడ్డం మధు, బీమ్ సందేష్, ఆశ్రమ నిర్వహకులు నాగరాజు తదితరులున్నారు.

# ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం

## ఇప్పటి వరకు 800 సినిమాలలో నటించా: సినీనటుడు సుమన్



**మిర్యాలగూడ, మార్చి 1 ప్రభాతవార్త :** ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని సినీనటుడు సుమన్ అన్నారు. శుక్రవారం స్థానిక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో సుమాన్ అకాడమీ కరాటే చాంపియన్‌షిప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ గురుకుల పాఠశాలల విద్యార్థులకు కరాటే బెల్టులను పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ తాను మార్షల్ అర్ట్స్ కరాటే అకాడమీ స్థాపించి 50ఏళ్లు అవుతుందని, దేశవ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు, మహిళలు కరాటే నేర్చుకుంటున్నట్లు తెలిపారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతి ప్రాంతంలో కరాటే అకాడమీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు మహిళలకు ఉచిత కరాటే శిక్షణ అందిస్తున్నామన్నారు. కరాటే నేర్చుకోవడంతో అత్మరక్షణతో పాటు శారీరక దారుఢ్యం దోహదపడుతుందన్నారు. దీని వలన ధైర్యం పెరుగుతుందని, ఎంతటి సమస్య ప్రమాదం వచ్చిన పరిష్కరించుకునే ధైర్యం ఉంటుందన్నారు. కులమతాలకతీతంగా అన్ని వయస్సుల వారు అందరూ కరాటే నేర్చుకోవాలని సూచించారు. గిరిజన పేద విద్యార్థులకు ఉచిత కరాటే శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీలు కూడా కులమతాలకతీతంగా నడవాలని, కులాల చిచ్చుపెట్టే ప్రజల్లో వైశ్యమ్యాలను సృష్టించవద్దన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించాలని, క్రమశిక్షణతో మెలగాలని కోరారు. ఇప్పటి వరకు 800 సినిమాల్లో నటించానని, తెలుగులో 100 సినిమాలు హీరోగా పూర్తి చేశానన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు సైదులు, భాణావత్ రామకృష్ణనాయక్, శ్రీనివాస్, పద్మావతి హాస్పిటల్ మేనేజర్ డైరెక్టర్ కే.నాగనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది

## -ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదాద్రి ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేక స్వాగతం పలికి ఆశీర్వచనం చేసి లడ్డు ప్రసాదం అందజేశారు. కొండపైన తూర్పు రాజగోపురం ఎదురుగా ఉన్న క్యూలైన్ల సమీపంలో స్వామివారికి మొక్కు చెల్లించుకుని కొబ్బరికాయలు కొట్టే స్థలాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో భక్తులు మొక్కులు తీర్చుకోవటం కోసం స్వామివారిని దర్శించుకొని కొబ్బరి కాయలు కొట్టే వారు కానీ ఆలయ అభివృద్ధి పేరు మీద కొబ్బరి కాయలు కొట్టే స్థలం లేకుండా చేయడం జరిగిందని, మళ్ళీ ఈ ప్రజాపాలనలో కొబ్బరి కాయలు కొట్టేందుకు స్థలం ఏర్పాటు చేసి ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా భక్తులు నిద్ర చయడం కోసం డార్మెంటరీ హాల్ నిర్మాణంతో పాటు తాత్కాలిక హాల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆలేరులో ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి యుద్ధ ప్రాతిపదికన పలు పనులను పునరుద్ధరించామని తెలిపారు. 300 మంది ఆటో కార్మికులకు విముక్తి చేసి కొండపైకి అనుమతించడంతోపాటు డార్మెంటరీ హాల్ నిర్మాణం, కొబ్బరికాయలు కొట్టడానికి స్థలాన్ని ఏర్పాటు చేసి, అర్చకులకు వసతులు ఏర్పాటు చేయడంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. అదేవిధంగా ఆలయంలో అర్చకులకు ప్రత్యేక వసతులు కల్పించి దానితోపాటు ఎక్కువ నిధులు ఇచ్చి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. సుమారు గంటపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి ఆలయంలోని పలు అంశాలపై చర్చించారని తెలిపారు. ఈ చర్చలో ముందుగా రివ్యూ సమావేశం నిర్వహించుకోని దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి సందర్శించిన అనంతరం యాదాద్రి ఆలయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తారని తెలిపారు. యాదాద్రి, భద్రాద్రి అని ఆంధ్ర పేర్లు పెట్టడం సరికాదని, త్వరలో యాదాద్రిని యాదగిరిగుట్టగా, భద్రాద్రని భద్రాచలంగా పాత సంప్రదాయం ప్రకారం మారుస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ




ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యాదాద్రి ఆలయ అర్చకుల కోసం రెస్ట్ రూమ్, వాష్ రూమ్ నిర్మాణం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# అనుమతి లేని నిర్మాణాలతో మున్సిపల్ ఆదాయానికి గండి ..

**కోదాడ టౌన్, ప్రభాతవార్త :** అనుమతి లేని నిర్మాణాలతో కోదాడ మున్సిపల్ కార్యాలయానికి రావాల్సిన లక్షలాది రూపాయల ఆదాయం కోల్పోతున్నా అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మున్సిపల్ నిబంధనల మేరకు ఏ నిర్మాణం చేపట్టాలన్న సదరు భూమిపై ఎల్‌ఆర్‌ఎస్, భవన నిర్మాణ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు ప్రభుత్వానికి నిర్ధేశించిన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఇట్టి నిర్మాణాలను పర్యవేక్షించేందుకు మున్సిపల్ కార్యాలయంలో పట్టణ ప్రణాళికా విభాగం ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ పరిధిలో క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది జరుగుతున్న నిర్మాణాలపై దృష్టి సారించి అనుమతి లేని నిర్మాణాలను అడ్డుకోవాల్సి ఉంటుంది. వాస్తవంగా టౌన్ ప్లానింగ్‌లో ఉన్న సిబ్బంది అనుమతి లేని నిర్మాణాల ప్రారంభాల్లో అడ్డుకోకుండా కొద్దిమేరకు నిర్మాణాలు జరిగిన అనంతరం నిబంధనల పేరిట బెదిరిస్తూ అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోదాడ మున్సిపాలిటీ పరిధిలో హుజుర్‌నగర్‌లో మేళ్ళ చెరువు రోడ్డులో ఇటీవల పలు అనుమతులు లేని నిర్మాణాలు చేపట్టినప్పటికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వీటిలో మద్యం దుకాణాలు సైతం కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారులు కానీ, మున్సిపల్ సిబ్బంది కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో అనుమతులు లేని నిర్మాణాలు ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఆర్డీవో అధ్యక్షతన డీఎస్పీ, మున్సిపల్ కమీషనర్, ఇరిగేషన్ డీఈ, క్రైం ఆఫీసర్‌లతో కూడిన టాస్క్‌ఫోర్స్ తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. కానీ నేటికి అనుమతులు లేని నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు టాస్క్‌ఫోర్స్‌కు కనీసం నివేదికను సైతం ఇవ్వకపోవడం అనుమానాలను దారి తీస్తుంది. ఇట్టి నిర్మాణాలలో ఎలాంటి ఇంటి పన్ను కూడా రాకపోవడంతో లక్షల రూపాయలు మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టినట్లు అయ్యింది. దీంతో పాటు సదరు నిర్మాణాలలో నిర్వహిస్తున్న వ్యాపారులు బిజీగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాల్సి ఉన్నా .. ఏ దుకాణదారుడు కూడా తీసుకోకుండా మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నా అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా టాస్క్‌ఫోర్స్ ఈ అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించి నిబంధనల మేరకు ప్రభుత్వానికి రావాల్సిన పన్నులను వసూలు చేసినట్లు అయితే కోదాడ మున్సిపాలిటీకి పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

# తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు బిజేపి కృషి

## ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సిఎం బ్రిజేష్ పాఠక్



**నల్గొండ అర్బన్,ప్రభాతవార్త:** గత 10ఏళ్లుగా దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తున్న ప్రధాని నరేంద్రమోడి నాయకత్వం బలపర్చాలని బిజేపితోనే దేశాభివృద్ధి సాధ్యమని ఉత్తరప్రదేశ్ డిప్యూటి సిఎం బ్రిజేష్ పాఠక్ అన్నారు. శుక్రవారం బిజేపి విజయసంకల్ప యాత్ర కృష్ణ బేసిన్ ముగింపు సభ పట్టణంలోని గడియారం సెంటర్‌లో నిర్వహించారు. బహిరంగ సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన రాజేష్ పటాక్ మాట్లాడుతూ దేశంలో మూడోసారి బిజేపి అధికారంలోకి వస్తుందని మళ్లీ ప్రధానిగా నరే ంద్రమోడి బాధ్యతలు చేపడతారన్నారు. దేశ వ్యాప్తంగా 400 సీట్లు బిజేపికి వస్తాయని తెలంగాణలో కూడా అత్యధిక సీట్లు బిజేపికి వచ్చే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలి అన్నారు. ప్రపంచదేశాలలో భారత్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు ప్రధాన మోడీ కృషి గొప్పదన్నారు.





ఆర్టికల్ 370, త్రిబుల్ తలాక్,చట్టాలను తెచ్చి సంచలన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గత పదివేలుగా తెలంగాణ ఉద్యమం పేరుతో కెసిఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేసి లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలను మోసి చేసి లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. రానున న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ బిజేపి అత్యధిక స్థానాలు గెలవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కాసం వెంకటేశ్వర్లు,దుగ్యాల ప్రదీప్‌కుమార్, ఉపాధ్యక్షుల గండిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, నూకల నరసింహారెడ్డి, వీరేలి చంద్రశేఖర్, శ్రీదేవిరెడ్డి, గార ్లపాటి జితేంద్రకుమార్, బండారుప్రసాద్, నూకల వెంకట్ నారాయణరెడ్డి, పోతపాక సాంబయ్య, శ్రీనివాసరావు, దాయం భూపాల్‌రెడ్డి, దాసోజు యాదగిరి చారి, పోతేపాక లింగస్వామి, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, చింతా ముత్యాలరావు, కొండ భవాని ప్రసాద్, ఐతరాజు సిద్దు,బొగరి అనిల్, బిక్షం రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.